

## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గద్దర్‌కు ఘన నివాళులు

వివరాలు లోపలి పేజీల్లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 08, ఆగష్టు 2023 16 పేజీలు



## ప్రగతి రథ చక్రాలు.. ఆగవు

పట్టుబట్టి జట్టు కట్టి అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదించుకున్నం

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు కేసీఆర్ నిర్ణయం ఫలించింది

ఎన్నో ఏళ్ల కల మున్నేరు ఆర్‌సీసీ వాల్

శాశ్వత పరిష్కారం కోసమే రూ.150 కోట్లు మంజూరు

మంత్రి పువ్వాడకు ఘన స్వాగతం పలికిన మున్నేరు నిర్వాసితులు, బీఆర్ఎస్ శ్రేణులు

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త

రాష్ట్రంలో పేదల రవాణా సౌకర్యాన్ని మరింత పటిష్ట పరిచి, మరింత మెరుగు చేసేందుకే టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. రూ.150 కోట్లతో మున్నేరు

2వ పేజీలో...



## డామిట్ కథ.. అడ్డం తిరిగింది



విద్యాశాఖ గుట్టు వీధిన పడింది

ప్రైవేటుపై నియంత్రణ కోల్పోయిన యంత్రాంగం

యాజమాన్యాల ఇష్టారాజ్యమైన వ్యవస్థ

గందరగోళంలో పరుగులు పెడుతున్న అధికారులు

అశ్వారావుపేట-ప్రభాతవార్త

**ఇప్పటిదాకా గుట్టుగా సాగిన ప్రైవేటు విద్యాలయాల గుట్టురట్టయింది. ఎప్పుడూ మనదే పైచేయి అనుకుంటే సాగదు. ఎల్లవేళలా ఒకేరకమైన నియంతృత్వ పోకడలనే నమ్ముకుంటే కాలం సహకరించదు. ఇప్పుడదే జరుగుతున్నది. ఇన్నాళ్లూ వ్యవస్థలను తమ ఇష్టారాజ్యంగా నడిపించిన కొన్ని పాఠశాలలకు ఈరోజు తలరాత ఎదురు తిరిగినట్లే కనిపిస్తున్నది. ప్రభాతవార్త దీనికి సంబంధించిన తీగను లాగితే ఎన్నో అక్రమాలు బయటపడుతున్నాయి.**

ఈ ఆర్గనైజేషన్స్ మీద అసలు విద్యాశాఖకు నియంత్రణే లేకుండా పోయినట్లు ధృవపడుతున్నది. ఆ ప్రైవేటు బడుల ఆడిటింగ్ నివేదికలు లేవు, ఇతరత్రా జమాఖర్చుల వివరాలు గానీ, చట్టం అమలు చేయమన్న ఏవిధమైన రికార్డులుగానీ, విద్యాశాఖ సేకరించడంలేదు. బాధ్యతగా యాజమాన్యాలూ సమర్పించడం లేదు. అవునులెండి.,ఆవు చేలో మేస్తే దూడ గట్టున ఎందుకు గడ్డి తింటుంది. అదీ నడి చేలోనే

2వ పేజీలో...



## ప్రభుత్వ పథకాల లక్ష్యాలను.. పూర్తి చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష

ఖమ్మం, ఆగస్టు 7, ప్రభాతవార్త ః

ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలు లక్ష్యాలను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో కలిసి తెలంగాణకు హరితహారం, గృహలక్ష్మి, ఇంటి పట్టాల పంపిణీ, జీవో 59, నోటరి భూముల క్రమబద్ధీకరణ, బీసీ, మైనార్టీలకు రూ. లక్ష ఆర్థిక సహాయం, గొర్రెల పంపిణీ, దళిత బంధు వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.... పథకాల అమలులో వేగం పెంచాలని, నిర్ధేశించిన సమయంలోగా లక్ష్యం పూర్తికి కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ అధికారులతో సమీక్షిస్తూ స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక రోజు కోటి మొక్కలు నాటేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఖమ్మం జిల్లాకు కేటాయించిన 4.49లక్షల లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలు, గుర్తింపు, గుంతల తవ్వకం

2లో...



16వ పేజీలో...

## గృహలక్ష్మి పథకానికి 10లోగా దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం, ఆగస్టు 7, ప్రభాతవార్త ః

గృహలక్ష్మి పథకానికి ఈ నెల 10లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వంత స్థలం ఉండి, ఇల్లు లేని నిరుపేదలు ఈ పథకానికి అర్హులని ఆయన అన్నారు.

దరఖాస్తుదారులు తహాశీల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, కలెక్టరేట్ లో గాని దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



16లో..

## ఫిర్యాదులను త్వరిత గతిన పరిష్కరించాలి

పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్



## అర్హులైన ప్రతీ ఒక్కరూ టీకాలు వేయించుకోవాలి

- మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమాన్ని ప్రారంభించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అల

16లో..

## డామిట్ కథ అడ్డం తిరిగింది

**(మొదటి పేజీ తరువాయి..)**

దిగుతుంది. విద్యాశాఖ తీరుతెన్నులు ఇప్పుడు ఇలానే ఉన్నాయి. తవ్వేకొద్దీ అనేక ఆసక్తికర లొసుగులు వెలుగులోకి వస్తున్నాయి.

**విద్యాశాఖకు నివేదికలే ఇవ్వడంలేదు:**

సోమవారం ప్రభాతవార్త ఈ ప్రైవేటు భాగోతాన్ని వెలికితీసిన క్రమంలో., యాధృచ్ఛికంగా ఓ ఆసక్తికర విషయం తెలిసింది. హైద్రాబాద్‌కి చెందిన ఒకరు విద్యాశాఖకు "సమాచారహక్కు చట్టం కింద" ఒక దరఖాస్తు పెట్టారు. ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్:1 లోని సెక్షన్ 5 రికగ్నిషన్ రూల్స్ ప్రకారం, ప్రైవేటు పాఠశాలల వారు విధిగా.,ఆయా మండల విద్యాశాఖాధికారులకు సమర్పిస్తున్న "వార్షిక నివేదికలను" తనకు కావాలని ఆయన కోరారు. ఇందులో ఆడిటింగ్ ఇత్యాది సమాచారం కోసం విజ్ఞప్తి చేశారు. "పే స్ట్రక్చర్" "ఫీస్ట్రక్చర్" లకు సంబంధించి ఆయా పాఠశాలల వారు సమర్పిస్తున్న కీలక ఆధారాలను కూడా ఈ హైద్రాబాదీ తన పిటిషన్‌లో అడిగారు. ఇంకేముంది విద్యాశాఖ ఉన్నతాధికారులు పరుగు లంకించుకున్నారు. వారి కూసాలు కదిలే పరిస్థితి వచ్చేసింది. ఈ లేఖ నేపథ్యంలో భద్రాద్రిజిల్లా విద్యాశాఖాధికారి వారు, సంబంధిత మండల విద్యాధికారులకు సమాచారాన్ని పంపించారు. తక్షణం మీ పరిధిలోని ప్రైవేటు విద్యాసంస్థల వారు మీ కార్యాలయానికి ఏటా సమర్పించే నివేదికలు కావాలని డిఈఓ సార్ ఎంఈఓ సార్‌ని ఆదేశించారు. అసలు వీళ్ళు ఆ నివేదికలను ప్రైవేటు నుంచి తీసుకుంటే కదా.,వీళ్లదగ్గర ఉండేది. వీళ్ళు అడగరు.,వాళ్ళు ఇవ్వరు. నిజానికి ప్రస్తుత అంశానికి సంబంధించి విశ్లేషించాలంటే, పోయిన సెప్టెంబర్ అంటే 2022 సంవత్సరం సెప్టెంబర్ చివరి కల్లా.,విధిగా అన్ని పాఠశాలలూ వారి నివేదికలను మండల కార్యాలయాలకు అందించి తీరాలి. ఇప్పుడు అధికారులు పరుగులు పెడుతున్నారంటే., ఆ నివేదికలను ఏడాది కావస్తున్నా ఇంకా తీసుకోలేదన్నమాట. అసలామాటకొస్తే చాలా ఏళ్ళుగా కూడా ఈ రిపోర్టులను అడగడం విద్యాశాఖే మానేసిందని, ఓ ప్రైవేటు పాఠశాల యజమానే ప్రభాతవార్త వద్ద వ్యాఖ్యానించారు. ప్రభుత్వం కూడా దీన్ని పూర్తిగా పక్కన పెట్టేసిందనే విమర్శలూ ఉన్నాయి. ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్:1 చెబుతున్నదేమిటి ? ఆరు నూరైనా ప్రైవేటు విద్యాసంస్థల నుంచి నిర్ణీత సమయంలో సమస్త సమాచారాన్ని తీసుకోవాలని విద్యాశాఖకు ఆదేశాలున్నాయి. మరి వీళ్ళు ఏం చేస్తున్నట్లు ? ప్రభుత్వమే అడగడంలేదని చాలా ఏళ్ళుగా ఈ నిబంధనలకు నిప్పెట్టేశారని ఆ స్కూల్ నిర్వాహకుడు చెప్పడం విడ్డూరమే. ఎందుకంటే సర్కార్ అడగకపోతే అడగకపోవచ్చు గాక.,నివేదికలు ఇవ్వనవసరం లేదని ఉత్తర్వులు జారీ చేయనప్పుడు, జీఓ :1 ని రద్దు చేయనప్పుడు బాధ్యతగా అవి సమర్పించాలనే కదా. పదిమందికి చదువు చెప్పి వారిని బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఈ పెద్దమనుషులు.,ఇలా బాధ్యత లేకుండా ప్రవర్తిస్తే, ఇంక వీళ్ళు పిల్లలకు చెప్పే పాఠాలెలా ఉంటాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు కదా.

**డామిట్ కథ అడ్డం తిరిగింది :**

సమాచార హక్కు చట్టం కింద ఆ దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని అందించడానికి అధికారులు నానా తంటాలు పడుతున్నారు. వీళ్లవద్ద ఎలాంటి ఆధారం లేదు. అందువల్ల డిఈఓ సారేమో ఎంఈఓ లకు నోటీసులిస్తే, ఎంఈఓ సార్ వారు ప్రైవేటు పాఠశాలల యజమానులకు తాఖీదు లిచ్చారు. "మీరు తక్షణం ఆడిట్ ఇత్యాది నివేదికలు" ఎంఈఓ కార్యాలయాలకు సమర్పించాలని అందులో సూచించారు. ఐతే ఇక్కడే ఒక ట్విస్ట్ ఎదురయింది. ఇప్పటికిప్పుడు ఆ నివేదికలను ఆయా ప్రైవేటు వారు కూడా ఇవ్వలేరు. ఎందుకంటే అసలు వాళ్ళదగ్గర ఉంటే కదా. దీంతో కథ అడ్డం తిరిగింది. కాదు కాదు.,ప్రైవేటు యాజమాన్యం అడ్డం తిప్పింది. సమాచారహక్కు చట్టం తమకు వర్తించదని కోర్టు ద్వారా తాత్కాలిక ఆర్డర్ తెచ్చుకున్నామంటూ, ప్రైవేటు పాఠశాలల సంఘం ఎంఈఓ లకు తేల్చి చెప్పినట్లు తెలిసింది. అంటే మేము మీకు సమాచారం ఇవ్వడంలేదని స్పష్టం చేసినట్లే కదా. కాబట్టి విద్యాశాఖ ఇప్పుడేం చేయాలి ? వీళ్ళు కూడా ఇలాంటి సమాధానమే చెపుతారా ? చెబితే చెల్లుతుందా ? జీఓ నెంబర్:1 లోని నిబంధనలేవీ తమకు వర్తించవని ఈ ప్రైవేటు వాళ్ళు మొండికేయగలరా ? విద్యాశాఖ ఇప్పుడేం చేస్తుందో చూడాలి. ఇందులోని మరిన్ని అక్రమాలను పాఠకులముందుంచడం జరుగుతుంది.

## ప్రగతి రథ చక్రాలు ఎప్పటికీ ఆగవు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆర్‌సీసీ కాంక్రీట్ వాల్ నిర్మాణం, అసెంబ్లీలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం అనంతరం మొదటిసారి ఖమ్మం విచ్చేసిన సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను మున్నేరు బ్రిడ్జి వద్ద భారీ సంఖ్యలో మున్నేరు ముంపు బాధితులు, ఆర్టీసీ ఉద్యోగులు, బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. 43 వేల మంది ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మనం ఎప్పటికీ రుణపడి ఉండాలని కోరారు.

ఖమ్మం మున్నేరుపై బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు ఇప్పటికే రూ.180 కోట్లు మంజూరు అయ్యాయని, ఇప్పుడు తాజాగా పేదలను మున్నేరు వరద ముంపు నుండి రక్షించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నివేదించగా తక్షణమే రూ.150 కోట్లు మంజూరు చేసి క్యాబినెట్‌లో పెట్టి ఆమోదించుకున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడా రాజీ పడదని, కేవలం ప్రజల సంక్షేమం మాత్రమే ఆశిస్తున్నదని అన్నారు.

## కరాటిలో ప్రతిభ కనబరిచిన త్రివేణి విద్యార్థులు

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 7, ప్రభాతవార్త :**



8వ షెడ్యూల్ షోటోకాన్ కరాటే ఛాంపియన్ షిప్ గురుషోటో కాన్ కరాటే వారి ఆధ్వర్యంలో వరంగల్లులోని మున్సిపల్ స్టేడియంలో జరిగాయని, ఆపోటీలో త్రివేణి విద్యార్థులు విజయం సాధించారని త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డా॥ వీరేంద్రచౌదరి తెలిపారు ఈ పోటీలో వ్యక్తిగత కటాలో మొదటి స్థానంలో గౌతమ్ సిద్దార్థ్, బి మహిందర్, బి కీర్తనలు నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కృష్ణవేణి, త్రివేణి పాఠశాలలు డైరెక్టర్ వై వెంకటేశ్వరరావు, సీఆర్‌వో మురళికృష్ణ, అకాడమిక్ ఇన్‌చార్జ్ ఎండి ముస్తాఫా, కిడ్స్ ఇన్‌చార్జ్ కె స్వప్న, ఐఐటీ ఇన్‌చార్జ్ అశోక్, క్యాంపసన ఇన్‌చార్జ్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌చార్జ్ సందీఫ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యత పథకాల లక్ష్యాలను పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

చేపట్టాలని అన్నారు. జిల్లాలో సంపద వనాల కింద మొక్కలు నాటి ప్రక్రియ 2వారాల్లో పూర్తి చేయాలని అన్నారు. ప్రతివారం జిల్లాలో 100గొర్రెల యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, గొర్రెల కొనుగోలు, లబ్ధిదారులకు పంపిణీ గొర్రెలకు భీమా సౌకార్యం కల్పన, తదితర అంశాలు, పకడ్బందీగా జరగాలని కలెక్టర్ తెలిపారు. మైనార్టీ సంక్షేమ శాఖ కింద జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం ప్రకారం లబ్ధిదారుల ఎంపిక త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. గృహలక్ష్మీ పథకం కింద జిల్లాలో ప్రతి తహశీల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఆగస్టు 10వరకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి గృహలక్ష్మీ కింద 3వేల ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని, గృహలక్ష్మీ పథకం పై గ్రామస్థాయిలో డప2 చాటింపు ద్వారా ప్రచారం నిర్వహించి దరఖాస్తులు స్వీకరించాలని కలెక్టర్ తెలిపారు. 2వ దశలో ప్రతి అసెంబ్లీ నియోకవర్గానికి 1100మంది లబ్ధిదారులకు దళిత బంధు పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, జిల్లాలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం స్థానిక ప్రజా ప్రతినిధుల సమన్వయంతో దళిత బంధు, లబ్ధిదారులను ఎంపిక చేయాలని అన్నారు. సోషల్ వెల్ఫేర్ పరిధిలో ఇంటి పట్టాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ కారుణ్య నియామకాల ప్రక్రియను 10రోజులలో నియామక ప్రక్రియ జూనియర్ అసిస్టెంట్ మిగిలిన వారికి కార్యాలయ సబార్డినేట్ పోస్టులు కింద భర్తీ చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు 59కింత క్రమబద్దీకరణ కోసం ఎంపికైన లబ్ధిదారుల నుంచి రుసుము వసూలు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు వ్యవసాయేతర నోటరీ భూముల క్రమబద్దీకరణకు ప్రభుత్వం అనుమతించిందని అన్నారు. ఆన్‌లైన్ మీ సేవా ద్వారా నోటరీ భూముల క్రమబద్దీకరణ కోసం దరఖాస్తుల స్వీకరిస్తున్నామని, దీనిపై పట్టణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. నోటరి భూముల కింద ఇప్పటి వరకు ఆన్‌లైన్ లో వచ్చిన ధరఖాస్తులను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలన్నారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, డి మధుసూదన్ నాయక్, జిల్లా అటవీ అదికారి సిద్దార్థ్ విక్రమ్‌సింగ్, డీఆర్డీవో విద్యాచందన, జిల్లా పశుసంవర్ధక అదికారి వేణుమనోహర్, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి జ్యోతి, జిల్లా మైనార్టీ సంక్షేమ అదికారి మహమూది, జిల్లా గిరిజన సంక్షేమ అదికారి కృష్ణనాయక్, ఇడిఎస్సీ కార్పొరేషన్ నవీన్‌బాబు, జిల్లా ఉద్యానవన అదికారిణి అనసూయ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు శ్రద్ధ చూపాలి

*మహబూబాబాద్, ఆగస్టు07, ప్రభాతవార్త*

ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. సోమవారం ఐడిఓసిలోని కాన్ఫరెన్స్ హాల్లో గ్రీవెన్స్‌డే సందర్భంగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. గూడూరు మండలం సీతానాగారంకు చెందిన చొప్పదండి రమ తన భర్త గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్‌గా పనిచేస్తూ విధి నిర్వహణలో ట్రాక్టర్‌పై నుండి కిందపడి చనిపోయాడని, తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని తన భర్త ఉద్యోగం తనకు ఇప్పించాలని ఆమె కోరారు. మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని 13వ వార్డుకు చెందిన వేల్పుల సత్యనారాయణ కాలనీలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయిందని తాము వృద్ధులమని తమకు న్యాయం చేయాలని దుస్స వెంకటలక్ష్మి విజ్ఞప్తి చేశారు. డి.ఎస్సి ద్వారా ఈసిఎఎన్ఎమ్‌లుగా 21 సంవత్సరాలుగా పిహెచ్‌సిలలో విదులు నిర్వహిస్తున్నామని



కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పరిగణిస్తున్నందున తగు న్యాయం చేకూర్చాలని కోరారు. అన్ని ధరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జెడ్పీసీఈవో, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్దతులతో అధిక దిగుబడులు

*గార్ల, ఆగస్టు7 ప్రభాతవార్త:*

మిర్చి, ప్రధాన పంటలలో మేలైన యాజమాన్య పద్దతులను అవలంభించడం ద్వారా రైతులు అధికదిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు అన్నారు. సీతంపేట గ్రామంలోని మిర్చినారుమడిని ఉద్యాన అధికారిఅరుణ్‌తోకలిసిక్షేత్రస్థాయిలో సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు మిర్చినారుమడిలో ఒకలీటరు నీటిలో 10గ్రా.ల 19:19:19, లేదా 3గ్రా.ల అగ్రోమిన్‌మ్యాక్స్ మందును పిచకారి చేయాలని దీంతో సూక్ష్మపోషక లోపనివారణే కాకుండా నారు ఏపుగా పెరుగుతుందన్నారు. 3గ్రా.లకోస్టైడ్ లేదా 2గ్రా.ల కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను ఒకలీటరు నీటిలో కలిపి పిచకారి చేయడం వలన తెగుళ్ళను నివారించు కోవచ్చన్నారు. పచ్చిరొట్ట పంటలు వేసిన రైతులు భూమిని కలియదున్ని ఎకరాకు 2బస్తాల సూపర్‌ఫాస్పెట్‌ను చల్లుకోవాలని రైతులకు సూచించారు.

## రాష్ట్ర అభివృద్దే సిఎం కేసీఆర్ ధ్యేయం

*మహబూబాబాద్, ఆగస్టు07, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర అభివృద్దే సిఎం కేసీఆర్ ప్రధాన ధ్యేయం అని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని స్థానిక వివేకానంద సెంటర్ నుండి పూసపల్లి మెయిన్‌రోడ్డు వరకు రూ.5కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. సిఎం కేసీఆర్‌కు మహబూబాబాద్‌పై ప్రత్యేక ప్రేమ ఉందని అందుకే జిల్లాగా ప్రకటించి అభివృద్ధికై అనేక నిధులు కేటాయించారన్నారు. అందులో భాగంగానే టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధుల నుండి ఈ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం రోడ్డు విస్తరణ మార్కింగ్‌ను పరిశీలించి పనులు వేగంగా చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు. ప్రజలందరు అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎం.డి.ఫరీద్, మార్నేని వెంకన్న, గద్దె రవి, చిట్యాల జనార్ధన్, గోగుల రాజు, దోలి లింగుబాబు, మార్నేని రఘు, దౌలగర్ శంకర్, కర్పూరపు గోపి, మున్సిపల్ అధికారులు,కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## మిషన్ ఇంద్రధనుష్ ప్రారంభం

*మహబూబాబాద్, ఆగస్టు07, ప్రభాతవార్త*

మిషన్ ఇంద్రధనుష్ ప్రోగ్రాం నేటి నుండి ఈనెల 12వరకు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టరన బి.హరీష్‌రాజ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. జిల్లాలో 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మొదటి విడుతగా ఈ నెల 12వరకు, రెండవ విడుతగా 11 నుండి 16వరకు, మూడవ విడుతగా 9నుండి 14వరకు మూడు విడుతలుగా ఈ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. జాతీయ వ్యాధినిరోధక టీకాల కార్యక్రమంలో టీకాలు వేయించుకొని ఐదేళ్లలోపు పిల్లలతోపాటు గర్భిణీలందరిని గుర్తించి టీకాలు వేయాలని, ఇప్పటి వరకు టీకాలు వేయించుకొని వారందరు కూడా ఈ మి షన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ రాజకుమార్ పాల్గొన్నారు.

# గద్దర్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి,ఆగస్టు 07,(ప్రభాతవార్త):** ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ పార్థీవ దేహాన్ని సందర్శించి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. గత కొన్ని రోజుల క్రితం హైదరాబాదు అపోలో హాస్పిటల్‌లో చేరి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిన గద్దర్ మృత దేహాన్ని కుటుంబ సభ్యులు ప్రజల సందర్శనార్థం ఎల్‌బి స్టేడియంలో ఉంచారు. గద్దర్ పాట ద్వారా తెలంగాణలోని వివిధ వర్గాలకు చెందిన ప్రజలను ఉద్రూతలూగించారని,తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుక ఆయన ఈ పాటల ద్వారా ఎంతో మంది యువతీ, యువకులు చైతన్య పరిచారన్నారు. ఆయన మృతి తెలంగాణరాష్ట్రానికి తీరని లోటని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు.

గద్దర్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ : ప్రజా గాయకుడు గద్దర్ పార్థీవ దేహానికి ఎమ్మెల్సీ కె. రఘోత్తమరెడ్డి పీఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు, పింగళి శ్రీపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీంధర్, సిఆర్‌టియు మాస పత్రిక ఎడిటర్ టి. ఇన్నారెడ్డి, సహ సంపాదకులు చిత్తులూరి ప్రసాద్‌లు పార్థీవ దేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.





గద్దర్ మృతి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు చెందిన ప్రజలు, ముఖ్యమంత్రి యువతీ, యువకులకు తీరని లోటన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపార ు.

# తుంబూరులో పర్యటించిన మాజీ ఎంపి పొంగులేటి

**సత్తుపల్లి,ఆగస్టు 07,(ప్రభాతవార్త):** మండల పరిధిలోని సత్తుపల్లి మండలం, తుంబూరు గ్రామానికి చెందిన నాగ బసవయ్య, నీల పాల శ్రీనివాసరావు, కె. రామారావులు ఇటీవల అనారోగ్యానికి గురికాగా, అదే విధంగా అదే గ్రామానికి చెందిన వేల్పుల ప్రసాద్ పొలం పని చేస్తుండగా, పొలంలో పాము కాటుకు గురై మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటి కో- చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోటూరి మానవతారాయ్ వారి స్వగృహాలకు వెల్లి ఆయా కుటుంబాలను పరామర్శించారు.

***వేంసూరులో పర్యటించిన పొంగులేటి :*** వేంసూరు మండలంలోని పలు గ్రామాలలో రోడ్డు ప్రమాదానికి గురైన మరియు వివిధ కారణాలతో మృతి చెందిన మరియు అనారోగ్యాలకు గురైన వారిని వారి గ్రామాలకు



వెళ్లి వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటి కో- చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్,మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోటూరి మానవతారాయ్‌లు సోమవారం వారి కుటుంబాలను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మృతి చెందిన వారిక చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కందుకూరు గ్రామానికి చెందిన గొర్ల వెంకట అప్పారెడ్డి, కర్రి వెంకటేశ్వరరావు, దుద్దిపూడికి



చెందిన జి. పద్మ, రోడ్డు ప్రమాదానికి గురైన భరణిపాడు గ్రామానికి చెందిన మందపాటి మాధవరెడ్డి, అనారోగ్యానికి గురైన మందపాటి అమెరికా రెడ్డి, చిన్న మల్లేల గ్రామానికి చెందిన కందిమళ్ల వెంకటేశ్వరరావు, రోడ్డు ప్రమాదానికి గురైన రాజేశ్వరరావును పొంగులేటి ఆయన అనుచరులు పరామర్శించారు. అదే విధంగా అడిసర్ల పాడు గ్రామంలో గాదె వెంకమ్మ ఇటీవల మృతి చెందగా, ఆమె చిత్ర పటానికి పొంగులేటి, ఆయన అనుచరులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ఆటో వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడుగా ఉమారావు

**ముదిగొండ, ఆగస్టు 7, (ప్రభాతవార్త):** ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో సోమవారం జరిగని ఐఎన్టీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ ముదిగొండ మండల అధ్యక్షులుగా కట్టకూరి ఉమారావు ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ యూనియన్‌లో లేరనే నేపంతో తమ యూనియన్ ఆటో డ్రైవర్లపై అధికార పార్టీ పెట్టే ఇబ్బందులు వేధింపులను ఎదుర్కొనేందుకు కొత్తగా లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నట్లు



తెలిపారు. ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా అధికార పార్టీ నేతల వేధింపులను న్యా య ం వ ర ం గా ఎదుర్కొనేందుకు అయ్యే ప్రతి ఖర్చు ఒక నుంచి పార్టీ తరుపున 50శాతం రాయితీతో కూడిన హెల్త్ కార్డులను ఇస్తున్నట్లు ప్రకటించి వెంటనే వాటి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే విధంగా యూనియన్‌లతో సంబంధం లేకుండా ప్రతి ఆటో డ్రైవర్లు పార్టీ తరుపున ఇన్సూరెన్స్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రక్రియ తక్షణమే అమల్లోకి వస్తుందన్నారు. ఆటో డ్రైవర్ సోదరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆటో డ్రైవర్ సోదరులకు భారీ రాక్యాలను పంపిణీ చేయడంతో పాటు బీఆర్ఎస్ కవి ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేసిన సత్తార్ మియాను మరికొంత మంది వీఆర్ఎస్, ఇతర పార్టీల ఆటో యూనియన్ నాయకులను, ఆటో డ్రైవర్లను ఐఎన్‌టీయూసీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, ఐఎన్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పమ్మి వెంకటేశ్వరరావు, ఐఎన్టీయూసీ నగర ప్రధాన కార్యదర్శి సీహెచన విప్లవ కుమార్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు అన్నదానం

**తల్లాడ, ఆగస్టు 07, (ప్రభాతవార్త):** మండల కేంద్రమైన తల్లాడలో గ్రామపంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మె సోమవారం 33వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కార్మికులు యుద్ధ నౌక, ప్రజా కవి, గాయకుడు గద్దర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ చాంద్, కంప్యూటర్ ఆపరేటర్ ఏ. రామారావు, ఎం. రామారావు, బి. నరేష్, కార్మికుల అధ్యక్షుడు ఎస్. శ్రీహరి, ఉపాధ్యక్షుడు డి. కృష్ణ, జి. రామకృష్ణ, శంకర్, మురళి, పుల్లారావు, రాకేష్, భిక్షం, ఏసు, ఏ. రవి, డి. సత్యం,



కె. వెంకటేశ్వర్లు, దనమ్మ, విజయ, మల్లిక, పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో హోంగార్డు మృతి





**దమ్మపేటరూరల్,ఆగస్టు 7 (ప్రభాతవార్త):** మండలంలోని మందలపల్లి హైవే పై సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు హోంగార్డులకు తీవ్రగాయాలయ్యాయి. అప్పారావు అనే హోంగార్డు కు సంఘటనా స్థలంలోనే రెండు కాళ్ళు పూర్తిగా విరిగాయి. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో అప్పారావు మృతిచెందాడు. తీవ్రంగా గాయపడ్డ యార్లగడ్డ సుబ్బారావు అనే హోంగార్డును ఖమ్మంలో చికిత్స పొందుతున్నారు. ఆయన పరిస్థితి నిలకడగా ఉన్నట్లు కుటుంబీకులు తెలిపారు. దమ్మపేట నుండి అశ్వారావుపేట వైపు వెళుతుండగా అటునుండి వస్తున్న బొలేరో వాహనం లారీని ఓవర్‌టేక్ చేసే క్రమంలో అదుపుతప్పి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. బొలేరో వాహనం లో ఉన్న సుమారుగా 20 మంది కూలీలకు కూడా తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్థానికులు దమ్మపేట ఆరోగ్య కేంద్రంలో చికిత్స కోసం తరలించారు. అప్పటికే హోంగార్డు అప్పారావు (343)కు రెండు కాళ్ళు నుజ్జయ్యాయని స్థానికులు తెలిపారు.బొలేరో లో ఉన్న వారికి కూడా ఇద్దరి పరిస్థితి సీరియస్ గా ఉన్నట్లు డాక్టర్ మణిదీప్ తెలిపారు. ఎస్ఐ రవికుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. హోంగార్డు అప్పారావు కుటుంబ సభ్యులను జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, యంపిపి సోయం ప్రసాద్, కొయ్యల అచ్యుతరావు, వైస్ సర్పంచ్ దారా యుగంధర్ తదితరులు పరామర్శించారు.

దహనసంస్కారాలకు కట్టెలు అందించిన అజీమ్‌టీం

అనాధలు, పేద ప్రజలు మరణించినట్లైతే వారి దహన సంస్కారాలకు కావాలసిన కట్టెలు ,ఇతరత్రా సేవలను మందలపల్లికి చెందిన అజీం టీమ్ సభ్యులు ఉచితంగా సరఫరా చేస్తున్నారు. దిక్కులేని వారికి యువత అన్నీ తామై చేస్తున్న ఈ కార్యక్రమాలను అందరూ ప్రోత్సహిస్తున్నారు. అజీమ్ టీమ్ సభ్యులు అబ్బులు,కుమార్ మాట్లాడుతూ ధనవంతులుగానీ, సేవా భావం గల మరెవరైనా ఎవరికి తగిన సహాయం వారు అందిస్తే త్వరలోనే ఉన్న షెడ్ నిర్మాణం చేయాల్సి ఉందని ,దాతలు సహకరం చాలని, కులమతాలకు అతీతంగా చేస్తున్న సేవలకు తోడ్పాటునందించాలని కోరారు.

## షార్ట్ సర్క్యూట్‌తో తాటాకుల ఇల్లు దగ్ధం



**కల్లూరు, ఆగస్టు 07, (ప్రభాతవార్త):** మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామానికి చెందిన పరిగడుపు కృష్ణకు చెందిన తాటాకుల ఇల్లు సోమవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. కృష్ణ, భార్య కూలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తుంటారు. ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. బట్టలతో సహా అన్ని సామాన్లు ప్రమాదంలో కాలి బూడిద కాగా కట్టు బట్టలతో మిగిలారు. ఘటనా స్థలానికి రెవెన్యూ, పోలీస్ అధికారులు చేరుకుని కాలి బూడిదైన ఇంటిని పరిశీలించారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.

## నేడు ఊట్కూరులో గేదెలకు వేలం

**కామేపల్లి, ఆగస్టు 7, (ప్రభాతవార్త):** కామేపల్లి మండలం ఊట్కూరు బందెల దొడ్డిలో ఉన్న 2గేదెలకు మంగళవారం వేలం పాట నిర్వహించనున్నట్లు సర్పంచ్ కోడెం సులోచన, పంచాయితీ కార్యదర్శి రవి సోమవారం తెలిపారు. గ్రామంలో ఉన్న గిరిజనులు వేలంపాటలో పాల్గొనాలని వారు కోరారు. ఈ మేరకు పంచాయితీ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రచారం కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు.




## రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని పునరుద్ధరించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పొదెం

భద్రాచలం, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరించడంపై భద్రాచల శాసనసభ్యులు మరియు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యులు పొదెం వీరయ్య హర్షం వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ లోక్ సభలో రీ ఎంట్రీ ఇవ్వడం దేశ ప్రజలకు శుభ పరిణామం అని, బీజేపీ ప్రభుత్వం రాహుల్ గాంధీపై కుట్రపూరితంగా పెట్టిన కేసులకు సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు నిలిపేసిన నేపథ్యంలో లోక్ సభ సచివాలయం ఆయన సభ్యత్వాన్ని పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు ఇచ్చిందని, ఇది బీజేపీ ప్రభుత్వానికి ఒక హెచ్చరిక లాంటిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ అధ్యక్షులు చింతరేల రవికుమార్, భోగాల శ్రీనివాస్‌రెడ్డి, బలుసు నాగ సతీష్, సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు చింతరేల సుధీర్, ఎడారి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోల ప్రతిపాదనలను త్వరితగతిన సమర్పించాలి

**-ఐటిడిపీ పీవో పత్రిక్‌జైన్**

భద్రాచలం ప్రభాతవార్త:



సంబంధిత ఎంపీడీవోల 2021-22 సంవత్సరాలకు సంబంధించిన ట్రైకర్ ఈఎస్ఎస్ ప్రతిపాదనలు త్వరితగతిన సమర్పించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం 23 మండలాల ఎంపీడీఓలతో ట్రై కార్‌కు సంబంధించిన పథకాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రైకార్ ఈఎస్ఎస్‌కు సంంధించిన 301 అప్లికేషన్‌ల ప్రతిపాదనలు త్వరితగతిన సబ్మిట్ చేయాలని, సెలక్షన్ అయ్యి కంప్లీట్ అయ్యి గ్రౌండింగ్ అయిన 344 స్కీమ్స్ సంబంధించిన వాటికి నిధులు వచ్చాయని, వాటిని స్థిరీకరణ చేసి యూసీ సబ్మిట్ చేయాలని ఆయన అన్నారు. అలాగే ఎమ్మెస్ ఎంఈ సంంధించి 13 దరఖాస్తులు బ్యాంకు నుండి శాంక్షన్ అయినవి త్వరతిగతిన ప్రతిపాదనలు సమర్పించాలని, ఈఎంఎస్ ట్రై కార్‌కి సంబంధించినవి బ్యాంకులో లాగినన అయ్యి ఉన్న వాటిని పూర్తిస్థాయిలో టీన్ అకౌంట్స్ ఓపెన్ చేసి వాటి వివరాలు త్వరగా సమర్పించాలని, పోడు భూములకు సంబంధించి దరఖాస్తులు గిరిజనులు ప్రతిరోజు ఐటీడీఏకు సమస్య పరిష్కారం కోసం వస్తున్నారని, వాటికి సంబంధించిన వివరాలు పూర్తిస్థాయిలో సేకరించి పరిష్రఇంచాలని, గిరిజన గ్రామాలలో గ్రామపంచాయతీ బిల్డింగుల నిర్మాణం కొరకు కొత్తగా శాంక్షన్ అయినవాటికి బిల్డింగ్ నిర్మాణం చేపట్టడం కొరకు ప్రభుత్వ భూములు గుర్తించి దానికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని ఆయన అన్నారు. ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్ఓ సురేష్‌బాబు, 23 మండలాలకు ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎల్డీఎంస్, ఆర్ఎం తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలకు మరణ శాసనం రాస్తున్న అటవీ సంరక్షణ చట్టం 1980

**-నియమాల సవరణ చట్టాలను ఎత్తివేయాలి**

**-సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కే.గోవర్ధన్**

భద్రాచలం ప్రభాతవార్త:



సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం, మణుగూరు సబ్ డివిజన్ కమిటీ, ప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ గిరిజన అభ్యుదయ భవనంలో సున్నం భూలక్ష్మి అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ప్రధాన వక్తగా కే.గోవర్ధన్, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ళ రమేష్, మానవ హక్కుల వేదిక(హెచ్ఆర్ఎఫ్) ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దాగం ఆదినారాయణ, పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి ఎ.నిర్మల, పీ.ఆదిలక్ష్మి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం ఆదివాసీ చట్టాలకు సవరణ చేస్తూ వారి భూములను, ఖనిజాలను, సంపదను బడా కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతుందని, ఆదివాసీలపై హింసను ప్రయోగించి, అడవుల నుండి వెళ్ళగొడుతుందని, ఆదివాసీ మహిళలను వివస్త్రగా చేసి ప్రదర్శనలు చేయిస్తున్నారని, ఈ దుర్మార్గ విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజలు, ముఖ్యంగా ఆదివాసీలు ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గోదావరి బ్రిడ్జి చెక్ పోస్ట్ నుండి బస్టాండ్ వరకు నుండి అంబేద్కర్ సెంటర్ నుండి ప్రదర్శన తెలంగాణ గిరిజన అభ్యుదయ భవనం వరకు చేరుకున్న అనంతరం ఈ భవనంలో సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు ఏం.నాగేశ్వరరావు, ఏఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బానోతు ఊక్లా నాయక్, జిల్లా నాయకులు డి.పున్నం చందు, అరుణోదయ జిల్లా నాయకులు జక్కం కొండలరావు, ఎస్.రవి, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు దుర్గం ప్రణయ్‌కుమార్, పీఓడబ్ల్యూ నాయకురాలు కోడిమ రాధ, కుర్సం సుజాత, పర్శిక వెంకటరమణ, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఎల్.రవి, పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఏ.సాంబ, జిల్లా కోశాధికారి జె.గణేష్, జె.మంజుల, పీఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు మోకాళ్ళ సుగుణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐటీడీఏఏ పీఓకు వినతిపత్రం ఇచ్చారు.

## జ్వరాలతో బాధపడుతున్న వారిని పరామర్శించిన జెడ్పీటీసీ శ్రీలత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ మరియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరేఎడ్డి శ్రీలత జ్వరాలతో బాధపడుతున్న వారిని పరామర్శించారు. సోమవారం సోంపల్లి పంచాయతీలో ప్రజలు విష జ్వరాల వలన బాధపడుతున్నరని తెలిసి ప్రభుత్వ పాఠశాలలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. వెంటనే అక్కడి చేరుకొని ప్రజలతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. పాల్వంచ ఆరోగ్య కేంద్రంలో సోంపల్లి గ్రామానికి చెందిన వారు చికిత్స పొందుతున్నారు అని హాస్పటల్‌కు చేరుకొని అనారోగ్యంతో ఉన్నవారిని పరామర్శించారు. ఆరోగ్యంతో బాధపడుతున్న వారికి బ్రేడ్లు, పండ్లు అందజేశారు. ఎవరు బయపడకండి అని ధైర్యం చెప్పి, ఆరోగ్య శాఖ సిబ్బందితో మాట్లాడి తగిన జాగ్రత్తలు తీసుకొమ్మని చెప్పారు. పీఏసీఎస్ ఛైర్మన్ బిక్కశాల శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, గ్రామకమిటీ అధ్యక్షులు బూరం శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ తోకల అనిత, గాదె నర్సిరెడ్డి, ధనుగూరి నాగేశ్వరరావు, పండగ రాములు, బర్ల జోషి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధ నౌక గద్దర్‌కు సిపిఎం నివాళి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

ప్రజా గాయకుడు, యుద్ధ నౌక కామ్రేడ్ గద్దర్‌కు సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ సంతాపాన్ని ప్రకటించింది. గద్దర్ చిత్రపటానికి సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ.. ప్రజా గాయకుడిగా గద్దర్ పాడిన పాటలు ప్రజల్లో చైతన్యాన్ని రగిలించాయని అన్నారు. ఆయన మరణం ప్రజా ఉద్యమానికి తీరని లోటని అన్నారు. గద్దర్ మృతికి తీవ్ర సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సిపిఎం పట్టణ కమిటి ప్రకటించింది. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకట రామారావు, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు చేగుండి శ్రీనివాస్, నకిరికంటి నాగరాజు, కోరాడ శ్రీనివాస్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## రహదారిపై వెళ్తున్న లారీలో ఆకస్మాత్తుగా మంటలు

**-తృటిలో తప్పించుకున్న డ్రైవర్ క్లీనర్**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం లారీ ఆర్డి సమీపంలో లారీ దగ్ధమైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ఈ సంగటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సారపాక ఐటీసీ నందు లారీ లోడింగ్ చేసేందకు భూపాలపల్లి నుండి సారపాక వస్తున్న ఓ లారీ లక్ష్మీపురం లారీ యార్డ్ వద్ద ప్రయాణిస్తున్న లారీ ఆకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన డ్రైవర్, క్లీనర్లు లారీ ఆపి కిందికి దిగారు. దీనిని గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బంది సమాచారం అందించారు. బూర్గంపహాడ్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన బూర్గంపహాడ్ ఎస్ఐ రాజ్‌కుమార్, అదనపు ఎస్ఐ నాగబిక్షం సిబ్బందితో కలిసి సంగటన స్థలానికి చేరుకొని ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ సంఘటనకు సంబంధించి ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవాలి

**-టీఏజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఆగష్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఆదివాసీలందరూ ఘనంగా నిర్వహించుకోవాలని సీపీయం అనుబంధం టీఏజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండలం జడ్.వీరభద్రాపురం గ్రామంలో ఆ సంఘం గ్రామ జనరల్ బాడీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా కారం పుల్లయ్య మాట్లాడుతూ .. ఈ నెల 9వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో సభలు నిర్వహించి జెండాలు ఆవిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివాసీ దినోత్సవాన్ని ఆదివాసీ హక్కుల దినంగా ప్రకటించారు. ఆగష్టు 9వ తేదీన సెలవుదినంగా ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, కొమురం చంటి, కొండబాబు, కారం నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.



# 12న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

ప్రభాతవార్త బోనకల్ : ఆగస్టు 7

ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం యుఎస్‌పిఎస్ ఆధ్వర్యంలో ఈనెల 12న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని యుఎస్‌పిఎస్ బోనకల్ స్టీరింగ్ కమిటీ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చింది. బోనకల్ ఉన్నత పాఠశాలలో పోరాట కార్యక్రమాలకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ యాకూబ్ పాషా మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప దోన్నతులు, బదిలీలు, నియమాకాలు పూర్తి చేయాలని, పిఆర్‌సి ప్రకటించి, మధ్యంతర, భృతి విడుదల చేయాలన్నారు. 317 బాధితుల సమస్యలు పరిష్కరించాలని, 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పథకం వర్తింప పచేయాలని, నూతన పెన్షన్ విధానం రద్దు



చేయాలన్నారు. ఆరోగ్యకార్డులను సమర్థవంతంగా అమలు చేయాలని, ఆరోగ్యకార్డులను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 398 ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, పండిట్ , పిఇటీలకు పదోన్నతులు ఇవ్వాలని, పెండింగ్ కరువు భత్యాలను విడుదల చేయాలన్నారు. పెండింగ్ బిల్లులు విడుదల చేసి నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలన్నారు. జీపిఎఫ్, టిఎస్ జిఎల్ఐ రుణాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం ఈనెల 12న ఖమ్మంలోని పెవిలియన్ గ్రౌండ్ నుంచి ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాత కలెక్టరేట్ ఎదురుగా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈకా ర్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ మండల బాధ్యులు గుగులోత్ రామకృష్ణ, బి.ప్రీతం, గోపాలరావు, నరిసంహారావు, రంగారావు, లక్ష్మి, వెంకన్న, శ్రీహరి, సత్యజిత్, యుటిఎఫ్ జిల్లా సభ్యులు సదాబాబు తదితరులు పాల్గొన్నారు.




## సిసి రోడ్లకు శంకుస్థాపన



ప్రభాతవార్త బోనకల్ : ఆగస్టు 7

మండలంలోని చొప్పకట్లపాలెంలోని సిసి రోడ్లకు జడ్పి చైర్మన్ లింగాల కమలరాజు, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రతి పంచాయతీకి ప్రభుత్వం ఇస్తున్న రూ.10 లక్షల ఎస్‌డిఎఫ్ ఫండ్ భాగంగా చొప్పకట్లపాలెంలో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక పల్లెలు అభివృద్ధి చెందాయన్నారు. ఇంతటి చక్కటి పాలన అందిస్తున్న కేసిఆర్‌ను మరోసారి సిఎం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతి నిధులు, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గండుగులపల్లిలో గాలికుంటు వ్యాధి టీకాలు



దమ్మపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త:

మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపిపి సోయం ప్రసాద్ ప్రారంభించగా మండల పశువైద్యాధికారి మన్యం రమేష్‌బాబు ఆధ్వర్యంలో జీవాలకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా మండలంలో గల దాదావు 25వేల పశువులకు గాలికుంటు టీకాలు వేయడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మండలంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాసాని ప్రసాద్, నారాయణరావు, రవి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ మృతిపట్ల ఐఎఫ్‌టియూ సంతాపం



తల్లాడ, ఆగస్టు 07, ప్రభాతవార్త

యుద్ధ నౌక, ప్రజా కవి, గాయకుడు గద్దర్ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ మండల కేంద్రమైన తల్లాడలో సోమవారం భారత కార్మికుల సమాఖ్య (ఐఎఫ్‌టియూ) తల్లాడ శాఖ ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియూ జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా, రామకృష్ణ, రాఘవ, కిట్టు, వీరస్వామి, శేషు, యాకుబ్, వెంకట్, గట్టయ్య, వెంకటేశ్వర్లు, నరసింహారావు, ప్రవీణ్, రాకేష్, నాగులమీరా, శ్రీరామ్, సైదా పాల్గొన్నారు.

## రేషన్‌కార్డు లేని కుటుంబాలకు గృహలక్ష్మి అమలు చేయాలి



ప్రభాతవార్త బోనకల్ : ఆగస్టు7

రేషన్‌కార్డులేని కుటుంబాలకు గృహలక్ష్మి అమలు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు న్నారు. మండల కేంద్రంలోని సోమవారం తహశీల్దార్ కార్యలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మండలంలో ఒకే ఇంటిలో నేటికీ 10 మంది సభ్యులు ఉన్న కుటుంబాలు వందల సంఖ్యలో ఉన్నాయన్నారు. డబుల్ బెడ్ రూం ఇల్లు కలగానే మిగిలిపోయింనది, గృహ లక్ష్మి పథకం కూడా అదేమాదిరిగా మారిందన్నారు. తెలంగాణలో రెండుసార్లు టీఆర్ఎస్ పార్టీ రెండుసార్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా నేటికీ అర్హులైన పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకపోవడం సిగ్గు చేటన్నారు. గృహలక్ష్మి పథకంలో అప్పటి ఉద్యమకారులైన యువత నేడు అనర్హులుగా మిగిలారన్నారు. గృహలక్ష్మి దరఖాస్తు చేసుకోవడానికి కేవలం మూడు రోజులుమాత్రమే గడవు ఉండడం అత్యంత బాధాకరమన్నారు. ఈ మూడు రోజుల్లో కులం, ఆదాయం, ఇతరత్రా పత్రాలు సమకూర్చుకోవడ అసాధ్యమన్నారు. ఈ నెల 30 వరకు గడువు పొడిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపిఐ సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం, మండల కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన పవన్, సీపిఐ మండల నాయకులు సాధనపల్లి అమరనాధ్ పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు పొంగులేటి పరామర్శ



పెనుబల్లి రూరల్, ఆగస్టు 07, ప్రభాతవార్త:

రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ కో – చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండాలపాడు గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పిల్లి సర్వేశం ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ ఎంపి పొంగులేటి ఆయన స్వగృహానికి వెళ్లి సర్వేశం చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సర్వేశం కుమారులు, కాంగ్రెస్ నాయకులు పిల్లి నవ జీవన్‌బాబు, సురేష్‌లను పరామర్శించి ఆ కటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్ బాబు, పోటూరి మానవతా రాయ్, అలుగోజు చిన్న స్వామి, గూడూరు మాధవరెడ్డి, రాజబోయిన కోటేశ్వరరావు, వంగా దామోదర్, ఎద్ల నర్సింహారావు, మందపాటి వెంకటరెడ్డి, దొంతు మాధవరావు, యలమంచి రమేష్, సధానందరావు, తెల్లం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాగొడ్డుగూడెం గ్రామంలో

### ఆదివాసీల భూములకు సర్వే చేసి హక్కు పత్రాలు ఇవ్వాలి



అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వాగొడ్డుగూడెం గ్రామంలో ఆదివాసీ భూములకు సర్వే చేసి హక్కు పత్రాలు ఇవ్వాలని ఆదివాసీ నాయకులు ఊకే వీరాస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వాగొడ్డుగూడెంలో ఆదివాసీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో పొజిషన్‌లో లేరనే సాకుతో సర్వే చేయకుండా ఆదివాసీ హక్కులను హరిస్తున్నారని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేయకుండా సాగులో లేరని వారికి హక్కులు లేవని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. వెంటనే ఆ భూములను సర్వేచేసి ఆదివాసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుమన్, రమేష్, రమేష్, బాబూరావు, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తులు చేసుకోండి

కారేపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త :

సింగరేణి మండల పరిధిలోని వివిధ గ్రామపంచాయితీలకు చెందిన అర్హులైన లబ్ధిదారులు గృహలోక్ష్మి పథకానికి ధరఖాస్తులు చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ అన్నారు. మండల కార్యాలయంలో గృహలక్ష్మి పథకంకు అర్హులైన లబ్దిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించబడుతున్నవని తెలిపారు.

## కళ్ళకలక జాగ్రత్తలు పాటించండి: డా॥ శ్రేష్ఠ సఫాలియా

కారేపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త :

కారేపల్లి మండలంఒలని వివిధ ప్రాంతాల్లో కళ్ళ కలక వ్యాధి వ్యాపిస్తున్నందున మండల ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాధికారి డా॥ శ్రేష్ఠ సఫాలియా అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం మాట్లాడుతూ..... కళ్ళకల వ్యాధి బ్యాక్టీరియా కాదని, అదొక వైరస్ అన్నారు. కళ్ళకలక వ్యాధి వచ్చిన వ్యక్తి వాడిన టవల్, సబ్బు, పక్కబట్టలు వేరే వ్యక్తులు వినియోగిస్తే వేరే వ్యక్తులకు సంక్రమించే అవకాశం ఉంటుందన్నారు. కళ్ళకలక వచ్చిన వారు ఇంట్లో నుండి బయటకు రావద్దని, వారికి బట్టలు, సబ్బులు సపరేట్‌గా ఉంచాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కళ్ళ కలకలకు సంబంధించి డ్రాప్స్, టాబ్లెట్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. కళ్ళ కలక సమస్య ఒకరోజు తగ్గేది కాదని, కనీసం వారం రోజుల పాటు డ్రాప్స్, టాబ్లెట్స్ వాడాల్సి ఉంటుందన్నారు. కళ్ళకలక గురించి భయపడవలసిన పనిలేదని, అది వచ్చిన వారు వేడి నీటితో బట్ట కాపడం పెట్టుకొని మందులు వాడుతూ, తగిన జాగ్రత్తలు తీసుకుంటే నయమైపోతుందని పేర్కొన్నారు.






# అర్హులైన పోడుసాగుదారులకు హక్కుపత్రాలు మంజూరు చేయాలి

## - కలెక్టర్‌కు వినతి

పాల్వంచ, ఆగస్టు 7 - ప్రభాతవార్త:

అర్హులైన పోడు సాగు దారులకు అందరికీ హక్కుపత్రాలు ఇవ్వాలని, గతంలో పోడు భూములకు ధరఖాస్తు చేసుకోని వారికి మళ్లీ ధరఖాస్తు స్వీకరించి పోడు సర్వే చేయాలని, ఉమ్మడి ఉల్వనూరు పరిధిలోని లక్ష్మీదేవిపల్లి పంచాయతీలోని పలు సమస్యలపై కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. 8 పంచాయతీలకు సంబంధించిన పశువైద్యశాలను మంజూరు చేయాలని, గ్రామ పంచాయతీలో చింతగుంపు దగ్గరలో 15 కుటుంబాలకు చేతిపంపు బోరింగ్ అవసరమని, గ్రామ పంచాయతీలో ఇప్పటి వరకు సీసీ రోడ్లు



మంజూరు చేయలేదని, అలాగే నర్సింహాసాగర్ గ్రామంలో మధ్య గుంపులో ప్రాథమిక పాఠశాల భవనం శిధిలావస్థలో ఉందని, ఈ పాఠశాలకు ప్రహరీగోడ, మల మూత్ర విసర్జన గదులు కూడా లేవని, అనేక సమస్యలపై విన్నవించారు. ఈ కార్యక్రమంలో వజ్జా వాసు, కాలం చిన్న లక్ష్మీ,కాలం సురేష్ రాపోలు, సమ్మయ్య, పూనెం కన్నమ్మ, వజ్జా అరుణ, మోడెం రమాదేవి, పాయం శాంతమ్మ, ఊకె కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై పరీక్షల్లో ఎంపికైన వారికి సత్కారం

ములకలపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త :



తెలంగాణలో ఆదివారం విడుదలైన ఎస్సై పరీక్షా ఫలితాల్లో ములకలపల్లి మండలం నుంచి ఇద్దరు ఎస్సైలుగా ఎంపికయ్యారు. మండల పరిధిలోని సూరంపాలెంకు చెందిన నవిత, చాపరాలపల్లికి చెందిన తురక బాలకృష్ణలు ఎస్సైలుగా ఎంపిక కావడంతో వారిని ములకలపల్లి ఎస్సై సాయి కిషోర్ రెడ్డి సోమవారం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఎంపికైన ఎస్సైలకు ఫోన్‌చేసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపి శాంతి భద్రతలు పరిరక్షణకు కృషిచేసి పనిచేసే ప్రదేశాల్లో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

## వనమాకు అనుకూలంగా సుప్రీంకోర్టు స్టే

### - ఇది కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల విజయమే

### - డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ, ఆగస్టు 7 - ప్రభాతవార్త:



ఎమ్మెల్యే వనమాకు అనుకూలంగా సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం ప్రజాస్వామ్య విజయం అని, కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల విజయం అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యేపై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ వనమా సుప్రీంకోర్టులో అప్పీలు చేయగా సోమవారం సుప్రీంకోర్టు స్టే ఇచ్చిందని, దీనిపై కొత్తగూడెం నియోజకవర్గం యావత్తు హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. పాల్వంచ అంబేద్కర్ సెంటర్‌లో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు విజయోత్సవ సంబురాలు జరిపారు. బాణసంచా పేల్చారు. స్వీట్లు పంచి పెట్టారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే వనమాల ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మంతపురి రాజుగౌడ్, ఎస్వీఆర్‌కే ఆచార్యులు, మహిపతి రామలింగం, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మల్లెల శ్రీరాంమూర్తి, కొత్వాల సత్యనారాయణ, ముత్యాల ప్రవీణ్, కాల్వ ప్రకాశరావు, కనగాల నారాయణరావు, దాసరి నాగేశ్వరరావు, బత్తుల మధుచంద్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు సామూహిక సీమంతాలు

ములకలపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త :

మండల పరిధిలోని పొగళ్లపల్లి పంచాయతీ పరిధిలోని పొగళ్లపల్లి సెక్టార్ రాజుపేట అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాధవి మాట్లాడుతూ గర్భిణులు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని, అప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటుందని అవగాహన కల్పించారు. అలాగే తల్లులు బిడ్డలకు ముర్రుపాలు తాగించి తల్లిపాలే ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పుల్లారావు, కార్యదర్శి రియాజుద్దీన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌తో పాటు అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు సన్మానం

చంద్రుగొండ, ఆగస్టు 7 - ప్రభాతవార్త:



చంద్రుగొండ మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలుచేపట్టిన సందర్భంగా చంద్రుగొండ మండల పాస్టర్స్ వెల్ఫేర్ తరపున సన్మానించారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ కారర్యక్రమంలో యేసురత్నం, ఏలియా కుమార్, లాజరస్, జడ్సన్, ఆంతోని, కన్నయ్య, యోహాను తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచా కాల్చిన చైర్‌పర్సన్ సీతాలక్ష్మీ

కొత్తగూడెం మున్సిపాలిటీ, ఆగస్టు 7 - ప్రభాతవార్త:



కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుపై హైకోర్టులో అనర్హత వేటు వేయడంతో సుప్రీంకోర్టులో సవాల్ చేస్తూ పిటీషన్ దాఖలు చేసిన ఎమ్మెల్యే వనమా నేడు హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వడం జరిగింది. తీర్పు వెలువడటంతో ఆనందంతో కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోలాపురి ధర్మరాజు, పరమేష్ యాదవ్, వనచర్ల విమల, రుక్మాంగదర్ బండారి, పల్లపు లక్ష్మణ్, నాయకులు మాదా శ్రీరాములు, కొండ పూర్ణ, గౌస్, షరీఫ్, చంద్రయ్య, దొమ్మేటి నాగేశ్వరరావు, సూరిబాబు, మజీద్, పురుషోత్తం, రుద్రంపూర్ రాజేంద్రప్రసాద్, నిమ్మల సాగర్‌లు పాల్గొన్నారు.

## త్రివేణి విద్యార్థులే కరాటే విభాగంలో మేటి

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 7 - ప్రభాతవార్త:



స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి విద్యార్థులు కరాటేలో ప్రతిభ చాటారు. 8వ నేషనల్ షోటోకాన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2023 పోటీలు వరంగల్ వేదికగా ఆగస్టు 5,6 తేదీల్లో నిర్వహించగా, త్రివేణి విద్యార్థులు కే. సాయి మనోజ్ఞ, పవన్‌శ్రీకర్‌లు ప్రథమ బహుమతి సాధించగా, వారిని డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీష్, ప్రిన్సిపాల్స్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్, సౌజన్యలు అభినందించారు.

## పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలి

### -దుమ్ముగూడెంలో తల్లిపాల వారోత్సవాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు పట్టించడం వల్ల బిడ్డ ఎంతో ఆరోగ్యకరంగా ఉంటుందని దుమ్ముగూడెం ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు సహానా సుల్తానా ధనలక్ష్మిలు అన్నారు. దుమ్ముగూడెంలోని ఆర్లగూడెం, నర్సాపురం సెక్టార్‌లలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సామూహిక సీమంతాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ముర్రుపాలు పిల్లలకు అమృతం లాంటిదని, వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని, రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు ఇవ్వడం వల్ల, తల్లుల్లో దీర్ఘకాలిక వ్యాధులైన మధుమేహం, థైరాయిడ్ వంటి వ్యాధులు తగ్గుతాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్‌వాడీ టీచర్‌లు, ఆయాలు, తల్లులు, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ, సీతారామయ్య ట్రస్ట్ ద్వారా ఇంటింటికి మంచినీరు సరఫరా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో గ్రామపంచాయతీ, యలమంచి సీతారామయ్య ట్రస్ట్ ద్వారా సోమవారం ఇంటింటికి మంచినీరు సరఫరా చేశారు. పర్ణశాలలో మిషన్ భగీరథ, మోటారులు రిపేరుకు రావడంతో గత మూడు రోజులుగా దుమ్ముగూడెం గ్రామంలో మంచినీటి ఎద్దడి ఏర్పడింది. దీనికి స్పందించిన గ్రామపంచాయతీ సర్పంచ్ మడి రాజేష్, యలమంచి సీతారామయ్య ట్రస్ట్ కన్వీనర్ యలమంచి శ్రీనుబాబు ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకుల ద్వారా ఇంటింటికి మినరల్ వాటర్‌ను త్రాగునీరు కోసం అందించారు. గ్రామంలో ఇంటింటికి మంచినీటి సరఫరా చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి సతీష్, దల్లి వేణుబాబు, బర్రి నర్సింహారావు, కర్రి రవీంద్రకుమార్, ఎస్కె హుస్సేన్‌అహ్మద్, బైరెడ్డి సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్‌సీను నియమించాలి

### -యూఎస్‌పీసీ డిమాండ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఉపాధ్యాయల సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఎఫ్ఎల్ఎన్ శిక్షణా కేంద్రం నర్సాపురం హై స్కూల్‌లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు, యూటీఎఫ్ మండల, జిల్లా నాయకులు మాట్లాడుతూ .. ఉద్యోగ, ఉపాధ్యాయులకు 2023 జూలై 01వ తేదీ నుండి రెండవ పీఆర్సీను అమలు చేయాల్సి ఉన్నప్పటికి ఇప్పటి వరకు పీఆర్సీ కమిటీను కూడా ప్రభుత్వం నియమించకపోవడాన్ని వారు ఖండించారు. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల కార్మికుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పీఆర్సీని వెంటనే నియమించి కమీషన్ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అద్యక్షుడు బీ.రాజు, ప్రధాన కార్యదర్శి బీ.రవి, యూటీఎఫ్ నాయకులు ఎస్.శ్రీను, భద్రు, కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

# పండుగ ఉజ్వల్ మహంత్‌కు ఒలంపియాడ్ స్టేట్ 7వ ర్యాంకు

- బంగారు పతకం సాధించిన 'శారద' విద్యార్థి
- మరో ఇద్దరికి ఎక్స్‌లెన్స్ అవార్డులు
- విద్యార్థులను అభినందించిన పాఠశాల యాజమాన్యం



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 7 - ప్రభాతవార్త:*

విద్యార్థుల ప్రతిభను మెరుగుపర్చడంలో భాగంగా జాతీయ స్థాయిలో జరిగిన ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ టెస్టులో కొత్తగూడెం విద్యార్థి రాష్ట్ర 7వ ర్యాంకు సాధించి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. కొత్తగూడెం పట్టణంలోని శ్రీ శారద విద్యాలయంలో 5వ తరగతి చదువుతున్న పండుగ ఉజ్వల్ మహంత్ గతేడాది జరిగిన 2022-23 ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ టెస్టులో పాల్గొని తన ప్రతిభను కనపర్చారు. ఉజ్వల్ మహంత్ తన 4వ తరగతిలో జరిగిన ఒలంపియాడ్ గణితశాస్త్రం పరీక్షలో ఉత్తీర్ణులైన రాష్ట్ర 7వ ర్యాంకు సాధించి బంగారు పతకంతో పాటు రూ.700 రివార్డును కైవసం చేసుకున్నాడు. అదే విధంగా ఇదే పాఠశాలకు చెందిన మరో ఇద్దరు విద్యార్థులు కే.ధృవ కృష్ణ, కే.హరికృతిక్ రాజ్‌లు ఇదే పరీక్షలో ఎక్స్‌లెన్స్ అవార్డులు సాధించారు. బంగారు పతకం సాధించిన ఉజ్వల్ మహంత్‌ను పాఠశాల హెడ్ మిస్ట్రెస్ శాలిని కుమారి సోమవారం పాఠశాల ఆవరణలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ... విద్యార్థులు తమ నైపుణ్యతను చాటేందుకు ఇలాంటి ప్రతిభను వెలికి తీసే పరీక్షలు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. తమ పాఠశాల విద్యార్థులు ఇండియన్ ట్యాలెంట్ ఒలంపియాడ్ టెస్టులో ప్రతిభను కనపర్చిన రివార్డులు, అవార్డుల సాధించడం ఎంతో గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో కూడా చదువులో పోటీతత్వంతో మరెన్నో ఉన్న శిఖరాలను విద్యార్థులు అదిరోహించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శారదా విద్యాలయం పాఠశాల సిబ్బంది బామర్ అజయ్ సింగ్, ఉబ్బని శరత్ చంద్ర, ఉపాధ్యాయురాలు రాధ పాల్గొన్నారు. విద్యార్థి పండుగ ఉజ్వల్ మహంత్‌ను పాఠశాల కరస్పాండెంట్ జలగం రంగారావు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వమే ఉపాధ్యాయులకు ఇండ్ల ప్లాట్లు ఇప్పించాలి

*చండ్రుగొండ, ఆగస్టు 7 - ప్రభాతవార్త:*



పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడెం జిల్లాలో ఉపాధ్యాయులకు ప్లాట్లకు సేల్‌డీడ్‌లేనందువల్ల, రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్ సౌకర్యం లేదని, ఇళ్లు కుట్టుకోవడానికి రుణాలు పొందే అవకాశం కూడా ఉండదని, ప్రభుత్వమే ఉపాధ్యాయులకు ఇండ్ల ప్లాట్లు ఇప్పించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డి.వెంకటేశ్వరరావు అన్నారు. చండ్రుగొండ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఈ విషయంపై చొరవ చూపించి ఉపాధ్యాయుల సొంతింటి కలను నెరవేరానచలని కోరారు. ఈ సమావేశంలో ఆరిఫ్, లక్ష్మణ్, హెచ్ఎం ఆనందరావు, బాజిర్, రాములు, జయకర్, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరింమంటే అక్రమ అరెస్టులా

- ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు

*జూలూరుపాడు, ఆగస్టు 7 - ప్రభాతవార్త:*

గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలని, నూతన విద్యావిధానం 2020 తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, తక్షణమే గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ప్రైవేట్ యూనివరినసటీలకు అనుమతులు ఇవ్వవద్దని, అర్ధరాత్రి నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నాయకత్వాన్ని ముందస్తుగా అక్రమ అరెస్టులు చేయడానికి వారు తీవ్రంగా ఖండించారు. గార్లపాటి పవన్‌కుమార్, బోడా అభిమిత్ర, చిమట సర్వేశ్ కుమార్, కల్యాణ్ సాయి, నవీన్, అనీల్, తేజ, తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 7 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం నడిబొడ్డున ఉన్న బస్టాండ్ సెంటర్‌లోని ప్రియదర్శిని డిగ్రీ కాలేజీ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధకారమని, ఈ ఆత్మహత్య అసలు కారణాలను పోలీసులు క్షుణనంగా పరిశీలించి లోతైన దర్యాప్తు నిర్వహించి బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ డిమాండ్ చేశారు. కాలేజీకి చెందిన వివేక్ సార్ వేదింపుల వల్ల ఈ విద్యార్థి చనిపోయాడని ప్రచారం జరుగుతుందని, తల్లిదండ్రులు కూడా తెలియజేశారని, పోలీసులు వివేక్ సార్‌ను వెంటనే అరెస్టు చేసి విచారణ నిర్వహించాలని, అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని , ఇలా కాలేజీ యాజమాన్యాల వేదింపులతో భవిష్యత్తులో ఏ విద్యార్థి ఆత్మహత్య చేసుకోకూడదని చిన్న చిన్న విషయాలకు విద్యార్థులు ఆత్మహత్య చేసుకొని తల్లిదండ్రులకు తీరమైన దు:ఖాన్ని మిగిల్చకూడదని అన్నారు. విద్యార్థులు మనోధైర్యంతో ముందుకు అడుగులు వేయాలని చెప్పారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాస్తారోకో

*జూలూరుపాడు, ఆగస్టు 7 - ప్రభాతవార్త:*



గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వామపక్ష రాజకీయ, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా సోమవారం జూలూరుపాడులో రాస్తారోకో నిర్వహించారు. 33 రోజుల నుంచి కార్మికులు సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దున్నపోతు మీద వాన కురిసిన సందర్భంగా వివరించడం సరైంది కాదని దుయ్యబట్టారు. ఇపనపటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల జేఏసీ జిల్లా కన్వీనర్ ఏదులాపురి గోపాలరావు, బానోత్ ధర్మ, వల్లమల చందర్రావు, చాంద్పాఆషా, రాయలసిద్ధు, గార్లపాటి పవన్, బోడా అభిమిత్ర, గార్లపాటి వెంకటి తదితరులు పాల్గొన్నారు.




# నేడు డయల్ యువర్ ఎస్పీ

*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 7 - ప్రభాతవార్త:*

ప్రతీ నెలా ఒకటో తేదీన జరగాల్సిన డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ నెల జరగలేదు. కావున 8వ తేదీన మంగళవారం ఉదయం 11.30 గంటల నుంచి 12.30 గంటల వరకు డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. జిల్లా ప్రజలు ఫోన్ చేసి తమ సమస్యలను తెలుసుకోవచ్చని కోరారు.

# గద్దర్ మృతికి ఎడవల్లి సంతాపం

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 7 - ప్రభాతవార్త:*



ప్రముఖ గాయకుడు గద్దర్ మృతికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ సంతాపం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గద్దర్ మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని, తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర చాలా కీలకం అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తన పాటా పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానం మా పోరు తెలంగాణ మా అనే పాటా యువతకు చైతన్యవంతం చేసిందని అన్నారు. రాయల శాంతయ్య, ఆంతోటి పాల్, పల్లపు వెంకటేశ్వర్లు, కళ్లేపల్లి రాజు, శనగ లక్ష్మణ్, చారి, పాంచాల నాగభూషణం, వేలెటి వెంకటేశ్వర్లు, రాం నాయక్, ఫైజుద్దీన్‌లు పాల్గొన్నారు.

# నేలకొరిగిన భారీ వృక్షాలకు పునర్జన్మ

- డైరెక్టర్ బలరాం ఆదేశాల మేరకు

విజయవంతంగా ట్రాన్స్ లొకేషన్

*కొత్తగూడెం, ఆగస్టు 7 - ప్రభాతవార్త:*



పర్యావరణ హిత చర్యలకు పెట్టింది పేరుగా ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మొక్కల పెంపు దలకు, వృక్షాల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుం టుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలు ఈదురు గాలులకు కొత్తగూ డెం హెడ్డాఫీస్‌లో ఉన్న 6 దశాబ్దాల నాటి భారీ మర్రి వృక్షం ఒకటి నేలకొరిగి పోగా పర్యావరణ హితుడు, వన ప్రేమికుడు డైరెక్టర్ (పా) బలరాం సూచనల మేరకు ఈ వృక్షాన్ని లోపలి వేర్లతో సహా జేసీబీతో పెకిలించి భారీ క్రేన్ సాయంతో ట్రక్కులోనికి ఎక్కించి కొత్తగూడెం బంగ్లోస్ ఏరియాలోని గెస్ట్ మ!స్ ప్రదేశంకి ట్రాన్స్ లొకేట్ చేశారు. షటిల్ కోర్టుకు పక్కనే ఉన్న మరో 50 ఏళ్ల వయస్సు ఉన్న భారీ దిరిసినం వృక్షం నేలకు పడిపోగా దానిని కూడా ఇదే మాదిరిగా షిటల్ కోర్టు వెనుకవైపుకి ట్రాన్స్ లొకేట్ చేశారు. గతంలో రామగుండం1 ఏరియాలో కూడా ఇదే విధంగా కొత్త ఓపెన్ కాస్ట్ గని ప్రాంతంలో పాతికేళ్ల వయస్సు ఉన్న చెట్టును వేర్లతో సహ తొలగించి వేరే చోట ప్రతిష్టించారు.

# హరితహారంతో పర్యావరణం సమతుల్యం

## -ఫారెస్ట్,పంచాయతీ నర్సరీలలో పెంచుతున్న లక్షలాది మొక్కలు



**అశ్వాపురం,ఆగస్టు07,ప్రభాతవార్త**

పర్యావరణ పరిరక్షణకు రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం తొమ్మిదవ విడుత కార్యక్రమానికి మండలంలో అటవీశాఖ ఆధ్వర్యంలో, పంచాయతీలలో పెంచు తున్న లక్షలాది మొక్కలు అందుబాటులో వున్నాయి. మండలంలో అటవీశాఖ ఆధ్వర్యంలో మొండికుంట గౌతమీనగర్‌లోని నర్స రీలలో మొక్కలు పెంచుతున్నారు. మొండికుంటలో వున్న సీతారామ నర్స రీలో వేప, చింత, నేరేడు, వేరుమద్ది, నెమలినార, ఉసిరి, రావి, మర్రి జాతులకు చెందిన 50వేల మొక్కలను సిద్ధంచేయగా, ఇప్పటికే కొన్ని మొక్కలను పంపిణీ చేసి పలుప్రాంతాలలో నాటారు. గౌతమీనగర్‌లోని నర్స రీలో నేరేడు, వేరుమద్ది, నెమలినార, ఉసిరి, రావి జాతులకుచెందిన మొక్కలను సిద్ధం చేశారు. మండలంలోని మొండికుంట అటవీప్రాంతంలో మొదటి,రెండవ విడుత హరితహారంలో నాటిన మొక్కలు చెట్లుగా వృద్ధిచెందాయి.మొండికుంట నుండి ఇరవెండి మీదుగా భద్రాచలంవెళ్ళే రహదారికి ఇరువైపులా నాటిన తంగెడు మొక్కలు చెట్లుగా వృద్ధిచెందాయి.ఈ చెట్లకు పూసే తంగెడుపూలు బతు కమ్మ పండుగకు స్థానిక మహిళలకు ఎంత ˇగానో ఉపయోగ పడుతున్నాయి. మొక్కల పెం పకం ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలోనే కాక, మండలంలోని 24గ్రామపంచాయతీల నర్స రీలలో ఒక్కో పంచాయతీకి 10వేల మొక్కలు టార్గెట్‌గా పెంచుతున్న మొక్కలను స్థానిక రోడ్ల కిరువైపులా,ప్రభుత్వ పాఠశాలల, కార్యాలయాల, వైకుంఠ ధామాలలోని ఖాళీ ప్రదేశాలలో మొక్కలను పెంచడం ద్వారా ప్రభుత్వం తలపెట్టిన హరితహారం లక్ష్యం నెరవేరనుంది. గతంలో మొండికుంట పరిసర ప్రాంతంలో నరిక ిన అడవిని ఫారెస్ట్ అధికారులు మొక ్కలు నాటి సంరక్షించడంతో మళ్ళీ అడవికి పూర్వవైభవం సంతరించుకుంది.ప్రతి పంచాయ తీలో పల్లె ప్రకృతివనం,మేజర్ పంచాయతీలలో బృహత్ పల్లె ప్రకృతి వనాలను పెంచడం ద్వారా వేసవి లో అధిక ఉష్ణోగ్రతలను తగ్గించడంతో పాటు, సేద దీరేందుకు ఆహ్లాదకరంగా మారుతున్నాయి.

**ద్వాలియా,ఇంచార్జ్ ఎఫ్ఆర్ఓ**

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమంతో ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఒక్కో నర్స రీలో 50వేల మొక్కలకు తగ్గకుండా నర్స రీలలో నిరంతరం మొక్కల పెంపకం చేపడుతున్నామని,గిరిజనులకు పోడుపట్టాలిచ్చాక కొత్తగా అడవులను నరకకుండా కాపాడుతున్నామని,అడవులకు పూర్వవైభవం తెచ్చేందుకు శ్రమిస్తున్నట్లు తెలిపారు.

# 22న పీకే ఓసీ-2 సొసైటీ ఎన్నికలు

## -జిల్లా సహకార అధికారి ఎన్.వెంకటేశ్వర్లు

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 7 ః**

ఈ నెల 22న సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకే ఓసీ-2 ఉద్యోగుల కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు జిల్లా సహకార అధికారి ఎన్.వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రటనలో తెలిపారు. ఈ ఎన్నికలు నిర్వహించుటకు స్టేట్ కోపరేటివ్ ఎలక్షన్ అథారిటీ హైదరాబాద్ వారు తనను నియమించినట్లు, ఈ నెల 7న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. ఈ సొసైటీలో డైరెక్టర్ స్థానాలు 6 ఉండగా ఎస్సీ లేదా ఎస్టీలకు-1, ఉమెన్-1, ఇతరులు-4 ఉన్నట్లు తెలిపారు. ఈ నెల 10,11,14తేదీల్లో నామినేషన్ల స్వీకరణ, ఈ నెల 16న నామినేషన్ల పరిశీలన, 17న నామినేషన్ల ఉపసంహరణ, 22న ఎన్నికలు నిర్వహణ, అదే రోజు ఫలితాలు ప్రకటన ఉంటుందన్నారు. ఆతర్వాత ఆఫీస్ బేరర్స్ ఎన్నిక ఫలితాలు ప్రకటించిన తర్వాత మూడు రోజుల్లోపు ఉంటుందని ఆయన తెలిపారు.

# ఇంటిపన్ను, కరెంట్ మీటర్లు, కొత్త కనెక్షన్లు ఇవ్వాలని వినతి

**కొత్తగూడెం మున్సిపాలిటీ, ఆగస్టు 7 – ప్రభాతవార్త:**



అశ్వారావుపేట గ్రామ పంచాయతీలోని 16 మంది సభ్యులకు ఇంటి పన్ను, కరెంట్ మీటర్, నీటి పంపు కొత్త కనెక్షన్లు ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలాను కోరారు. అశ్వారావుపేట గ్రామ పంచాయతీ రెవెన్యూ పరిధిలోని ఖమ్మం నుంచి అశ్వారావుపేట వచ్చే రహదారి ఎడమవైపు పాత పీడబ్ల్యూడీ రోడ్‌లో నివాసం ఉంటున్న వ్యక్తులకు 1987లో అప్పటి తహసీల్దార్ కొంతమంది సభ్యులకు ఇళ్ల పట్టాలు జారీ చేసియున్నారని, కానీ 2007 సంవత్సరంలో ఉన్న తహసీల్దార్, సీమకుర్తి శ్రీరంగం అనే వ్యక్తులు ఈ నెల 13 మంది కుటుంబ వ్యక్తులపై కొన్ని ఇబ్బందులకు, బెదిరింపు చర్యలకు పాల్పడగా అప్పుడు సదరు 13 మంది వ్యక్తులు హైదరాబాద్ హైకోర్టు వారిని ఆశ్రయిం చగా 2017 నంబర్2గా ఉన్న సీమకురినత శ్రీరంగం వారి కుమారుడు సీమకుర్తి నరసింహారావు గౌరవ హైకోర్టు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వారు ద్వారా జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం సంబంధిత సివిల్ కోర్టును ఆశ్రయి ంచామన్నారు. అశ్వారావుపేట మండలం అశ్వారావుపేట రెవెన్యూ గ్రామ పరిధిలోని ఖమ్మం నుంచి అశ్వారావుపేట రహదారి పక్కన ఉన్న ప్రదేశంలో నివాసం ఉంటున్న గృహ సముదాయంపై ఏమైన ఉత్తర్వులు పొందిన పిమ్మట తదుపరి చర్య తీసుకోవాల్సిందని తెలియపర్చనైందని హైకోర్టు తెలిపినా కానీ అప్పటి నుంచి ఇప్పటి వరకు వారు సివిల్ కోర్టు నుంచి ఎటువంటి ఉత్తర్వులు తీసుకొనిరాలేదు కాబట్టి ఆ 16 మంది సభ్యులు, నంబర్2గా ఉన్న సీమకుర్తి శ్రీరంగం కుమారుడు సీమకుర్తి నరసింహారావు వారి ఇరువురి మధ్యన వివాదం జరుగుతుందని, కాబట్టి స్టేషన్ హౌస్ ఆఫీసర్ పీఎస్ అశ్వారావుపేట ఈ భూమిని రిజిస్ట్రేషన్ భూమా లేక పాత పీడబ్ల్యూడీ రోడ్ భూమా అని తహసీల్దార్ వారికి స్టేషన్ హౌజ్ ఆఫీసర్ సీఎస్ వారు ధరఖాస్తు పంపించారు. అప్పుడు తహసీల్దార్ ఈ భూమిని పూర్తి విచారణ చేసి పాత పీడబ్ల్యూడీ రోడ్ అని నిర్ధారించి స్టేషన్ హౌజ్ ఆఫీసర్ సీఎస్ వారికి వివరణ ఇచ్చారు. సదరు 16 మందికి పొజిషన్ సర్టిఫికెట్ 18.2.2022న ఇచ్చారు. ఆ పత్రాలను మీరు పరిశీలించి వారికి పంచాయతీ నుంచి ఇంటిపన్ను, కరెంట్ మీట్, నీటి పంపు కొత్త కనెక్షన్లు ఇవ్వమని మిమ్మల్ని కోరుతున్నామని వారు అభ్యర్థించారు.



# గర్భిణులు, పిల్లలందరికీ టీకాలు వేయించాలి

## -ఐటిడిఏ పీవో పత్రీక్‌జైన్

**భద్రాచలం ప్రభాతవార్త:**

మిషన్ ఇంద్రధనుసు కార్యక్రమంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరు టీకాలు వేయించుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. సోమవారం భద్రాచలంలోని మారుతీ నగర్ ఆరోగ్య ఉప కేంద్రంలో మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆదివాసీ గిరిజన గ్రామాలలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 12వ తేదీ వరకు మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. షెడ్యూల్ ప్రకారం టీకాలు వేయించుకొని 0 నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలను, గర్భిణీలను గుర్తించడం జరిగిందని, ఇప్పటివరకు టీకాలు వేయించుకుని పిల్లలను, గర్భిణీలను మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ప్రత్యేక స్టేషన్‌లో టీకాలు వేయడం జరుగుతుందని, తప్పనిసరిగా ఆదివాసీ గిరిజనులు టీకాలు వేయించుకోవాలని, సంబంధిత వైద్య సిబ్బంది ఆదివాసీ గిరిజన గ్రామాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని గిరిజనులకు అవగాహన కల్పించి టీకాలు వేయించుకునే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గ్రామ గ్రామాన విరివిగా ప్రచారం చేయాలని ఆయన తెలుపుతూ, ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రాజకుమార్, డాక్టర్లు చైతన్య, సుభాష్, హెచ్ఈఓ దుర్గారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పనులు సకాలంలో పూర్తి చేయాలి



## -మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 7 ః**

అన్ని గనులు, డిపార్టుమెంట్లకు చెందిన సంక్షే మ అధికారులు పర్సనల్ డిపార్టుమెంట్ల పనులు సకాలంలో పూర్తి చేయాలని మణుగూరు ఏరి యా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ అన్నారు. ఆయన సోమవారం స్థానిక జీఎం కార్యాల యంలో ఏరియాలోని అన్ని గనులు, డిపార్టు మెంట్లకు చెందిన వెల్ఫేర్ ఆఫీసర్లు, మినిస్ట్రీయల్ స్టాఫ్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పర్సనల్ డిపార్టుమెంట్ విధులు ఎంతో కీలకమైనవని అందరూ బాధ్యతాయుతంగా పని చేయాలని అన్నారు. పారిశ్రామిక సంబంధాలు, ఉద్యోగుల పదోన్నతుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. టర్మినల్ బెనిఫిట్ విషయంలో కూడా ఎలాంటి జాప్యం లేకుండా చెల్లించుటకు కృషి చేయాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే సమన్వయంతో సంబంధిత అధికారులను సంప్రదించి సమస్య పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో పర్సనలన అధికారులు ఎస్.శ్రీనివాస్, వి.రామేశ్వర్‌రావు, మదార్ సాహెబ్, అవినాష్, వీరభద్రం, మధు, సుభానీ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తా

## -ఐటిడిపీ పీవో పత్రిక్‌జైన్



**భద్రాచలం ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందరికీ లబ్ధి చేకూర్చేలా కృషి చేస్తానని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఐటీడీఏఏ యూనిట్ అధికారుల సమక్షంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన దరఖాస్తుదారులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో గిరిజనులు ఎక్కువ శాతం పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు, రైతుబంధు రుణాలు, గిరిజన గ్రామాలలో కరెంటు సౌకర్యం కొరకు, కొత్తగా మతన్స్య సొసైటీలు ఏర్పాటు కొఒరకు, గురుకులాలలో ప్రవేశాల కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు, పోడు పట్టాలలో పేర్లు సరిచేయించుట కొరకు, జీవనోపాధి ద్వారా ఉపాధి పొందుట కొరకు ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు దరఖాస్తులు చేసుకున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా జీవనోపాధి పెంపొందించుకోవడానికి ప్రభుత్వ పథకాలు అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. గిరిజన దర్బార్‌లో పోడు భూముల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను తానే స్వయంగా పరిశీలించి తప్పకుండా సమస్య పరిష్కరిస్తానని ఆయన పోడు పట్టాదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్, ఇన్చార్జి ఆర్‌సిఓ గురుకులం డేవిడ్‌రాజ్, ఏవో భీమ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, డిఎంజిసిసి విజయ్‌కుమార్, ఎస్ఓ సురేష్‌బాబు, డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, ఉద్యానవన శాఖ అధికారి అశోక్‌కుమార్; ఏపీఓ పవర్ మునీర్ పాషా, డిఎస్ఓ ప్రభాకర్‌రావు, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# గద్దర్ జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి

**- ఐజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్ నారాయణ డిమాండ్**

**- గద్దర్‌కు టియుడబ్ల్యూజే(ఐజేయు) ఖమ్మం జిల్లా కమిటీ ఘన నివాళి**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ప్రజా వాగ్గేయకారుడు తన జీవితం మొత్తం నిస్వార్థంగా ప్రజాసేవ అంకితం చేసిన గద్దర్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని టీయుడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టెకోల రామనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గద్దర్ సంతాప సభ ఐజేయు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో జరిగింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, ఆ సంఘ నగర కమిటీ అధ్యక్షుడు మైస పాపారావు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ.. విభిన్న సిద్ధాంతాలు కలిగిన వ్యక్తులు సైతం ప్రేమించే గొప్ప వ్యక్తి, సాంస్కృతిక విప్లవ నిర్మాతగా పేరు తెచ్చుకున్న గద్దర్ జీవితం గురించి భావితరాలకు తెలియాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. గద్దర్ దేశ స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో ఆయన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర తొలి మలిదశ ఉద్యమాల్లో గొప్ప పాత్ర పోషించారని ఆయన గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని కొందరు నాయకులు ముందుకి తీసుకెళ్లి ఉండవచ్చు కానీ తెలంగాణ ప్రజల్లో ప్రధానంగా పల్లె నుంచి పట్నం వరకు అన్ని వర్గాల ప్రజల్లో ప్రత్యేక రాష్ట్ర కాంక్ష రగిలించడంలో గద్దర్ పాట గొప్ప పాత్ర పోషించిందని రామనారాయణ పేర్కొన్నారు. ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసిన గద్దర్ సమాజంలోని అసమానతలు దూరం చేసేందుకు ప్రధానంగా ఈ సమాజంలో అణచివేయబడిన దళిత గిరిజన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన బుర్రకథలు, పాటలు, ఆటలు ద్వారా పల్లె పల్లె తిరిగి వారిలో చైతన్యాన్ని రగిలించారని ఆయన పేర్కొన్నారు. అందుకే ఆయన జీవిత చరిత్రను భావితరాలకు చెప్పాలని ఆయన పేర్కొన్నారు. ప్రజల బాధలను ప్రభుత్వానికి రోజుల్లోనే గద్దర్ పాట గొప్ప మీడియా ఆయనే ఒక మాస్ మీడియా అని రామ్ నారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన గద్దర్‌కు ఘన నివాళి అర్పించారు. పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ఐజేయు రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకటరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, ఐజేయు రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, నాయకులు నలజాల వెంకటరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి కనకం సైదులు, సంఘ నాయకులు నామా పురుషోత్తం, జిల్లా ఉపాధ్యాక్షులు మొహిద్దన్, ఐజేయు నాయకులు యోగి నాటి మాధవరావు, కె.వెంకటేశ్వర్లు, సంతోష్, భరత్ ప్రసంగించగా సంతాప సభ సందర్భంగా నాయకులను వేదిక మీదకు ఐజేయు నాయకులు కూరాకుల గోపి వేదిక మీదకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమలో అక్రిటేషన్ కమిటీ సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులు గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సామినేని మురారి, నగర కమిటీ కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, కోశాధికారి రాయల బసవేశ్వరరావు, ఏలూరు వేణుగోపాల్, మేడి రమేష్, కళ్యాణ్ చక్రవర్తి, గడల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.






## తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ముస్తఫానగర్ సెక్టార్‌లో 21వ డివిజన్‌లో సోమవారం తల్లిపాల వారోత్సవాలు జరుపుకోవడం జరిగింది. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల గురించి, ముర్రుపాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 20 డివిజన్ కార్పొరేటర్ మేడా ప్రశాంత లక్ష్మి, 21 డివిజన్ కార్పొరేటర్ ఆళ్ళ నిరోషరెడ్డి, ఐసీడీఎస్ సుపర్‌వైజర్ పుష్పలత, అంగన్వాడీ టీచర్స్ సీహెచ్.అంజలి, ఆర్.కృష్ణకుమారి, ఆశ వర్కర్ వీ.సునీత తదితరులు పాల్గొన్నారు.

## మాతృశ్రీ తల్లిపాల వారోత్సవాలు

ఖమ్మం, ఆగస్టు 7, ప్రభాతవార్త ః

మాతృశ్రీ సంతాన సాఫల్య కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



నిర్వహించారు. ఈ సందర్భంగా డా॥ నీరజ మాట్లాడుతూ... అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రుపాలను ఒక గంటలోపు తాగించాలని, చిన్న పిల్లలు తల్లిపాలు తాగడం వల్ల రోగనిరోదక శక్తి పెరుగుతుందని, తల్లిపాలు లేని వారితో పోలిస్తే వారు అధిక బరువు, ఊబకాయం, మధుమోహానికి గురయ్యే అవకాశం చాలా తక్కువగా ఉంటుందని, నవజాత శిశువులకు గొప్ప భోజనం తల్లపాలు ఎందుకంటే ఇది అనేక సాధారణ పిల్లల అనారోగ్యాలను నివారించడంలో సహాయపడే ప్రతిరోదకాలను కలిగి ఉంటుందన్నారు. తల్లిపాలు ఇచ్చే సమయంలో విడుదలయ్యే హార్మోన్ ఆక్సిటోసిన్, గర్భాశయం సంకోచించడంలో సహాయ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డా॥ రాజేస్, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



## శిథిలావస్థ భవనాలను కూల్చివేయుటకు టెండర్‌దారుల దరఖాస్తుల ఆహ్వానం

**-ఐటిడిపీ పీవో పత్రిక్‌జైన్**

భద్రాచలం ప్రభాతవార్త:

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలోని గిరిజన గురుకుల కళాశాల బాలికలు భద్రాచంలోని శిథిలావస్థలో ఉన్న ఒక వసతి గృహమును కూల్చివేయుటకు ఆసక్తిగత టెండర్‌దారుల నుంచి దరఖాస్తులను కోరుచున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక చేయబడు టెండర్ దారులు భవనం కూల్చివేయుటకు భనవంలోని ఉపయోగపడే ఇనుము, కిటికీలు, తలుపులు మొదలగునవి తీసుకొని ఎక్కువ ధర చెల్లించిన వారికి ప్రాజెక్ట్ అధికారి ఐటీడీఏ భద్రాచలం వారి కమిటీ ద్వారా టెండర్ దారు ఎంపిక నిర్ణయించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆసక్తి గల టెండర్ దారులు ఈనెల 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఐటీడీఏ భద్రాచలం నందు గల కార్యనిర్వాహక ఇంజనీర్ ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ వారి కార్యాలయంలో దరఖాస్తులను పని దినాలలో సమర్పించాలని, ఈ నెల 11వ తేదీన ఉదయం ఐటీడీఏ భద్రాచలం కార్యాలయంలో కమిటీ ద్వారా టెండర్ పారములు తెరవబడునని అన్నారు.

# ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు జర్నలిస్టుల ఘన నివాళి



**తెలంగాణ రాష్ట్ర సాధనలో గద్దర్ గళం చిరస్మరణీయం**

**తెలంగాణ యూనియన్ ఆఫన వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రదాన కార్యదర్వి చిర్రా రవి**

ఖమ్మం, ఆగస్టు 7, ప్రభాతవార్త ః

తెలంగాణ రాష్ట్ర సాదన కోసం తొలి, మలి దశ ఉద్యమాల్లో ప్రజా యుద్ధనౌక గద్దర్ వినిపించిన గళం భవిష్యత్తు తరాలకు మార్గదర్శకమని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతి పట్ల టీయూడబ్ల్యుజె (టీజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్ లో సంతాపసభ ఏర్పాటు చేసి గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జర్నలిస్టులు ఘన నివాళులర్పించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు అద్యక్షతన జరిగిన గద్దర్ సంతాప సభలో యూనియనల్ జిల్లా నాయకులు చిర్రా రవి మాట్లాడుతూ.... ప్రత్యేక తెలంగాన రాష్ట్ర సాధన కోసం గద్దర్ ఆడి, పాడి జాతిని మోల్కోల్పి ఉద్యమానికి ఆయువుపట్టు అయ్యాడని, రాష్ట్ర సాధన కోసం ఆయన కృషి చిరస్మరణీయంమని కొనియాడారు. గద్దర్ విద్యార్ధి దశ నుండి ఆయన రాసిన పాటలు ఆడిన ఆటలు సబ్బంద వర్గాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చాయన్నారు. రారజకీయాలకతీతంగా గద్దర్ దేశవ్యాప్త ప్రజాభిమానాన్ని చూరగొన్నాడని అన్నారు. అటువంటి మహానీయుడికి జర్నలిస్టులు గన నివాళుల ర్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు విజేత, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కిగోపి, జిల్లా ఉపాద్యక్షులు టీఎప్ చక్రవర్తి, జిల్లా నాయకులు అడపాల నాగేందర్, రాజేంద్రప్రసాద్, ఎస్‌కె జానీపాషా, కాపర్తి నరేంద్ర, నాయకులు వల్లూరి సంతోష్, కరీష అశోక్, హుస్సైన్, మోహన్, పానకాలరావు, మందుల ఉపేందర్, సాయి, పులి శ్రీను, ఉపేందర్, వెంకట కృష్ణారావు, ఖాసీం, రోషిరెడ్డి, నరేష్, ఆంతోటి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మదు, యాదగిరి, రామచంద్రరావు, మహేష్ పాల్గొన్నారు.

## దొంగలను పట్టించిన సీసీ కెమెరాలు

**-ఇద్దరు సెల్ ఫోన్ దొంగలు అరెస్ట్**

**-ఒక ల్యాప్ టాప్, 5 సెల్ ఫోన్లు స్వాధీనం**

భద్రాచలం ప్రభాతవార్త:



భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు భద్రాచలం పట్టణ పరిసర ప్రాంతాలలోని ఇండ్లలో సెల్‌ఫోన్‌ల దొంగతనాలు జరుగుతున్నాయని సమాచారంతో భద్రాచలం బస్ స్టాండ్ వద్ద తనిఖీలు చేయగా భద్రాచలం పట్టణానికి చెందిన మైపా నవీన్, చెంగల సాయికుమార్‌లు పోలీసుల కళ్ళుగప్పి తప్పించుకు తిరుగుతున్న దొంగలను చాకచక్యంగా సీసీ కెమెరాల సహాయంతో అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఒక ల్యాప్ టాప్, 5 సెల్‌ఫోన్‌లను రికవరీ చేయడం జరిగింది. నిందితులను రిమాండ్‌కు తరలించారు. అరెస్టు చేసిన భద్రాచలం పోలీసులను ఏఎస్పీ పారితోష్ పంకజ్ ఐపిఎస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం టౌన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజురెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.




## గ్రామీణ వైద్యులు స్థాయికి మించి వైద్యం చేయరాదు

### -మణుగూరు పీహెచ్‌సీ వైద్యుల్ డాక్టర్ నిశాంత్‌రావు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 7 :*



గ్రామీణ వైద్యులు ప్రాథమిక చికిత్స చేయాలని స్థాయికి మించి వైద్యం చేయరాదని మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ నిశాంత్‌రావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు పీహెచ్‌సీ పరిధిలోగల గ్రామీణ వైద్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని మలేరియా, డెంగ్యూ కేసులు నమోదు అయినట్లుయితే వెంటనే పీహెచ్‌సీకి పంపాలన్నారు. హైయ్యర్ యాంటిబయాటిక్స్ వాడరాదని సూచించారు. ప్రజల ఆరోగ్యం కోసం సమన్వయంతో కలిసి పని చేసి ఆరోగ్య మణుగూరు సాధిద్దామన్నారు. ఇందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సీహెచ్‌వో వెంకటేశ్వరరావు, లింగ్యానాయక్, రాంప్రసాద్, ఆర్‌ఎంపీలు వెంకటేశ్వరరావు, ప్రభుదాసు, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 7 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మణుగూరు ఓసీ నందు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై సోమవారం అవగాహన కల్పించారు. మణుగూరు ఏరియా సింగరేణి ఆసుపత్రి వైద్యులు శేషగిరిరావు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

*కరకగూడెర,ప్రభాతవార్త:*

కరకగూడెం మండలం కేంద్రంలోని 1,2,3 అంగన్వాడీ కేంద్రాలలో సోమవారం మణుగూరు ఐసీడీఎస్ ఆద్వర్యంలో తల్లిపాల వారోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను తెలపడంతో పాటు, గర్బిణీలకు సీమంతం, చిన్నారులకు సామూహిక అక్షరబ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ భద్రమ్మ, అంగన్‌వాడీ టీచర్స్ భవాని, పద్మ, రమాదేవి, ఆశా మంగవేణి తధితరులు పాల్గొన్నారు..



## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 7 :*



మణుగూరు మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సోమవారం జాతీయ చేనేత దినోత్స వం ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక పద్మశాలి భవన్‌లో రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శి దుస్సా సమ్మయ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరూ సంఘటితంగా హక్కులు కాపాడుకోవాలని హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపు ఇచ్చారు. మండల పద్మశాలి సంఘం నాయకులు కోట శ్రీనివాస్, మహేశ్వరపు రమేష్, రుద్ర నాగరాజు, పులిపాక ప్రభాకర్, తాడి సత్యనారాయణ, వెన్న వెంకట్రావ్, తుమ్మ లక్ష్మీనారాయణ, పసునూటి రమేష్, చాడ శ్రీనివాస్, ఆమంచి ప్రసాద్, కానూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన వేతనాలు ఎంఎంసీ లబ్ధిదారులకు అమలు చేయాలి

### -మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు

### ఐఎఫ్‌టీయూ నాయకులు వినతి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 7 :*



11వ వేతన ఒప్పందంలో పెరిగిన వేతనాలు ఎంఎంసీ లబ్ధిదారులకు అమలు చేయాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం ఈసం కృష్ణయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎస్డీ నాసర్‌పాషా, మంగిలాల్, పద్మ, కౌలస్య, సావిత్రీ, గౌరమ్మ, కోటమ్మ, బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చిరుమళ్ల బ్రిడ్జ్‌ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కరకగూడెం మండలంలోని కరకగూడెం నుంచి చిరుమళ్ల గ్రామాల మద్యలో ఉన్నటువంటి పెదవాగు బ్రిడ్జిని సోమవారం మాజీ శాసన సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీవర్షాలకు కోతకుగురై రాహదారులు తెగిపోయాయని పెదవాగు వద్ద రోడ్డుతెగి సుమారు 8 గ్రామాలకు రాకపోకలు నిలిచి పోవండంత్రో ప్రజలు చాలా ఇబ్బందులు పడున్నారని అధికారులు రోడ్డుకు వెంటనే మరమత్తులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

*కరకగూడెం,ప్రభాతవార్త:*

మండల ఆయుర్వేద వైద్యశాల వైద్యులు డా.కుమారస్వామి ఆద్వర్యంలో సోమవారం కరకగూడెంలో ఆయుర్వేద ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యులు కుమారస్వామి సుమారు 70 మందిని పరీక్షించి వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యంలో దీర్ఘకాలిక వ్యాధులకు పరిష్కార మార్గాలున్నాయని, ప్రజలందరూ ఆయుర్వేద మందులను విరివిగా వాడాలని కోరారు. కీళ్లనొప్పులు, గ్యాస్‌ట్రబుల్, ఇమ్యూనిటీ పెంచేమందులు, జలుబు, దగ్గు, జ్వరం, తలనొప్పి, నడుంనొప్పి, చర్మవ్యాధులు తధితర వ్యాదులకు మందులు పంపిణీ చేశారు.

## బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన పాయం

*కరకగూడెం,ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం నర్సంపేట ఎస్సీ కాలని, వెంకట్రాంపురం. రఘునాధ పాలెం, వెూతె, గ్రామాలలో వర్షాలవలన వరదలు వచ్చిఇళ్లు కోల్పోయిన బాధితకుటంబాలను కాంగ్రెస్‌పార్టీ ఆద్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం పరామర్శించి, నిత్యావసర సరుకులు పంపిణీచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాల వలన వరదలు వచ్చి అనేక మంది ఇళ్లలు కోల్పోయి, వ్యవసాయ పొలాలు కోతకు గురై ఇసుక మేటలు వేసి చాలా మంది, తీవ్రంగా నష్టపోయారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి నియంత పాలనను ప్రజలు గమనిస్తున్నారని సమయం వచ్చినప్పు వారికి ప్రజలే బద్ది చెబుతారని, వచ్చేఎన్నికల్లో కాంగ్రెస్ అదికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎవరు అధైర్యపడవద్దని మీకు కాంగ్రెస్‌పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని, 500 రూపాయలకే వంటగ్యాస్ అందిస్తామని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని ఇలాంటి మరెన్నో పథకాలు ప్రవేశపెడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల జడ్పీటీసీ కొమరం కాంతారావు. సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కొమరం వెంకటేశ్వర్లు, కునుసోత్ సాగర్, యార్రా సురేష్, జలగం కృష్ణ, తధితరులు పాల్గొన్నారు..

## ప్రమాదబాధితుడిని పరామర్శించిన సూర్య

*అశ్వాపురం,ఆగస్టు07,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని రామచంద్రాపురం గ్రామానికిచెందిన మొగిళ్ళ వెంకటరెడ్డి ఇటీవల జరిగిన బైక్‌ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న ములుగు ఎమ్మెల్యే సీతక్క తనయుడు తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ధనసరి సూర్య సోమవారం బాధితుడి నివాసానికి వెళ్ళి పరామర్శించారు. బాధితుడిని పరామర్శించినవారిలో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రహీమ్‌ఖాన్, నియోజకవర్గ లీగల్ అడ్వైజర్ కోమటిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, లోకేష్‌రెడ్డి, యుగంధర్‌గౌడ్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్ళిన సీఐను సన్మానించిన దోసపాటి

*అశ్వాపురం,ఆగస్టు07,ప్రభాతవార్త.*

అశ్వాపురం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా రెండు సంవత్సరాలు విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్ళిన చెన్నూరి శ్రీనివాస్‌ను సోమవారం దోసపాటి రాంగారావు చారిటబుల్ నిర్వాహకులు, శ్రీ శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా దోసపాటి మాట్లాడుతూ గోదావరి వరదల సమయంలో మండల ప్రజలకు అనేక సేవలందించిన సీఐ భవిష్యత్తులో ప్రజల మన్ననలు పొందుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారజల కర్మాగార ఉద్యోగి జి శ్రీనివాసరావు, నర్సయ్య పాల్గొన్నారు.



# ప్రభుత్వం కంటే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోనే వేగంగా సేవలు

**- లయన్స్ క్లబ్ నూతన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ**

*తల్లాడ, ఆగస్టు 08, ప్రభాతవార్త*

ప్రజలకు విపత్కర పరిస్థితులు సంభవించినప్పుడు ప్రభుత్వం కంటే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోనే సహాయం వేగంగా అందుతుందని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. స్థానిక లూర్దుమాత పాఠశాల ఆవరణలో 14వ లయన్స్ క్లబ్ నూతన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ లయన్స్ క్లబ్‌కు విశిష్ట చరిత్ర ఉందని, సేవా కార్యక్రమాల ద్వారానే మంచి గుర్తింపు లభిస్తుందని, ఇటీవల వరదల సమయంలో ముంపుకు గురైన బాధితులను ఆదుకోవటంలో లయన్స్ క్లబ్ పిలుపులో భాగంగా సేవా కార్యక్రమాలు అందించడం



జరిగిందని గుర్తు చేశారు. నూతనంగా ఎన్నికైన వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, నంబూరి కనకదుర్గా ప్రసాద్, బెల్లంకొండ ఆంజనేయులుతో ప్రమాణ స్వీకారం చేయించారు. తల్లాడ లయన్స్ క్లబ్ సంక్షేమ కార్యక్రమాల్లో ఆదర్శంగా నిలిచిందని, భవిష్యత్తులో కూడా నిలవటం కోసం నూతన కమిటీ రెట్టింపు కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా వెంకట




నారాయణరెడ్డి తన తల్లిదండ్రులను సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ బాధ్యులు ఆయనకు సుత్తి జ్ఞాపికగా బహూకరించారు. జోన్ చైర్మన్ కర్నాటి లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నంబూరి మధు, దారా శ్రీను, జవ్వాజి నగేష్, రాజశేఖర్‌రెడ్డి, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోడు సాగుదారులకు పూర్తి స్థాయిలో పట్టాలు ఇవ్వాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలో పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులందరికి పూర్తి స్థాయిలో పట్టాలు అందించాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథ దుమ్ముగూడెం మండల కార్యదర్శి సాయన్న, ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు నరేష్, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పెద్ద ఆర్లగూడెం, రేగుంట, గ్రామాలకు చెందిన గిరిజన రైతులతో కలిసి కొత్తగూడెం కలెక్టరేట్‌లో ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ .. ఐదు ఎకరాలు ఉన్న వ్యక్తికి 30 కుంటలు, అర ఎకరం, ఎకరం ఉన్న రైతులకు 20 కుంటలకు మాత్రమే ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని, మూడు చోట్ల ఉన్న భూములకు ఒక భూమికే పట్టాలు అందించారని, రైతులందరికి పూర్తి స్థాయిలో పట్టాలు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకటేష్, చిన్నరాజు, చిన్నారావు, ముత్యమ్మ, కొర్సా తిరుపతిరావు, భద్రయ్య, రంగమ్మ, వెంకటమ్మ, పలువురు రైతులు పాల్గొన్నారు.

# తహసిల్దార్‌గా శిరీష బాధ్యతలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల నూతన తహసిల్దార్‌గా శిరీష సోమవారం బాధ్యతలను చేపట్టారు. ఇటీవల ముదిగొండ మండలంలో తహసిల్దార్ పనిచేస్తున్న శిరీషను ఉన్నతాధికారుల ఆదేశాలతో దుమ్ముగూడెం మండల తహసిల్దార్‌గా బదిలీ చేశారు. కాగా బదిలీ ఉత్తర్వులు అందుకున్న ఆమె సోమవారం దుమ్ముగూడెం మండల తహసిల్దార్‌గా బాధ్యతలను స్వీకరించారు.

# కొత్తగూడెంలో బీఆర్ఎస్ సంబురాలు



*కొత్తగూడెం, ఆగస్టు 7 - ప్రభాతవార్త:*

సుప్రీంకోర్టులో వనమాకు స్టే వచ్చిన సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా భారీ ఎత్తున సంబురాలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ చేశారు. కొత్తగూడెం గడ్డ వనమా అడ్డా అని నినాదాలు చేశారు. స్టే వచ్చిన సందర్భంగా వేలాది



మంది వనమా గృహానికి చేరుకొని దిక్కులు పిక్కటిల్లేలా వనమా జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ బాణసంచా పేల్చారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో వేలాది మంది వనమా అభిమానులు, కార్యకర్తలు పోటీలు పడి నృత్యాలు చేశారు. డప్పు వాయిద్యాలతో బస్టాండ్ ప్రాంతం మారుమోగింది. వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, సర్పంచ్‌లు భూక్యా పద్మ, చంటి, చంద్రశేఖర్, తాటి పద్మ, మోతి, ఉప సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌డే

*కొత్తగూడెం, ఆగస్టు 7 - ప్రభాతవార్త:*



ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి సమస్యల ధరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు., ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూధన్ రాజు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన వారికి సన్మానం

*కొత్తగూడెం, ఆగస్టు 7 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్‌లో టెండల్ సూపర్‌వైజర్ వెంగళ రమేష్ గత నెల 15వ తేదీన మెడికల్ అన్‌ఫిట్ అయిన సందర్భంగా పదవీ విరమణ పొందారు ఉద్యోగులు ఆయనను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ రజాక్, ఇంజనీర్లు బోడా శంకర్, ఉపేందర్‌బాబు, ఎండీ సత్తార్‌పాషా, పొదిల శ్రీనివాసరావు, సూపర్‌వైజర్లు వెంకటరాం, నాగమోహన్, ఐమన్స్, మధుకృష్ణ, ప్రవీన్‌కుమార్, ఈశ్వరరావు, బాబుదీన్, పీఆర్‌సీ రెడ్డి, రియాజ్, కేవీ రెడ్డి, పరశురాం, ఎండీ రహీం, చందులాల్, బిల్లా కృష్ణారావు, జయరాజ్, సముద్రాల శ్రీనివాస్, రాంచందర్‌లు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల రాస్తారోకో

*కొత్తగూడెం, ఆగస్టు 7 - ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె 33 రోజులకు చేరుకుంది. బస్టాండ్ సెంటర్‌లో చుంచుపల్లి మండలం లక్ష్మీదేవిపల్లి పంచాయతీ కార్మికులు బస్టాండ్ సెంటర్‌లో రోడ్డు మీద బైఠాయించి రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. చుంచుపల్లి మండల సీపీఐ పార్టీ కార్యదర్శి వాసిరెడ్డి మురళి మాట్లాడుతూ కార్మికులు న్యాయమన కోర్కెలు తప్ప గొంతెమ్మ కోర్కెలు కోరట్లేదని ఉన్నారు. సీఐటీయూ వీరన్న, దుంపల అమర్‌నాథ్, కిషోర్‌కుమార్, వంశీ, ప్రవీణ్, వెంకన్న, ఐలయ్య, మంజుల, కనకలక్ష్మీ, సరోజ, నరేష్, అనీల్, దుర్గాప్రసాద్‌లు పాల్గొన్నారు.

# న్యాయమే గెలిచింది.: ఎమ్మెల్యే వనమా

*కొత్తగూడెం, ఆగస్టు 7 - ప్రభాతవార్త:*



న్యాయమే గెలిచింది... ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి... ప్రజాస్వామ్యం మీద న్యాయస్థానాల మీద నమ్మకం కలిగిన వాడిని. తుది శ్వాస వరకు కొత్తగూడెం ప్రజల సేవలు పునరంకితమవ్వాలి. నా ఊపిరి కొత్తగూడెం గడ్డ మీద వదులుతా.. కొత్తగూడెం ప్రజలతో 40 ఏళ్ల అనుబంధం నాది. నన్ను ప్రజల నుంచి దూరం చేసే మగాడే లేడు. 40 ఏళ్లుగా కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల కోసం తాను అహోరాత్రులు శ్రమించాను. వారు కూడా నన్ను గుండెల్లో పెట్టుకొని చూసుకున్నారు. తనపై కుట్రలు, కుతంత్రాలు, చీకటి రాజకీయం జరిగిన ప్రతీ సారి ముఖ్యమంత్రి జాతిపిత సమానుడైన కేసీఆర్ తనకు అండగా ఉన్నారు. కేటీఆర్ దీవెన కూడా తాను మరువలేనిది. దేవుడి లాంటి కేసీఆర్ నాకు దైవం లాంటి వారు. ఆయన నాయకత్వంలో పనిచేయడం నా అదృష్టం.

# టవర్ ఎక్కిన లారీ డ్రైవర్

*కొత్తగూడెం, ఆగస్టు 7 - ప్రభాతవార్త:*

లారీ యూనియన్ గొడవల కారణంగా తమకు పని లేక ఇల్లు గడవక కష్టమవుతుందంటూ డ్రైవర్ సెల్ టవర్ ఎక్కిన సంఘటన సోమవారం రుద్రంపూర్ పంచాయతీ పరిధిలో ఉన్న బీఎస్ఎన్ఎల్‌ను రుద్రంపూర్ తండాకు చెందిన మేడిపల్లి కాంతారావు టవర్ ఎక్కి ఆత్మహ త్యా యత్నం ప్రయత్నం చేశాడు. యూనియన్ గొడవల కారణంగా లారీ లు నడవటం లేదని లారీలు నడవకపోవడంతో ఇంట్లోకి కనీసం తినడానికి కూడా కష్టమవుతుందని గొడవల వల్ల మేం ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు ఇంట్లో తినడానికి తిండి కూడా లేకుండా పోయిందని అన్నారు. టూటౌన్ ఎస్సై జుబేదా అక్కడికి చేరుకొని బాధితు లతో మాట్లాడి బుజ్జగించి టవర్‌పై నుంచి దిగి రావాలని సమస్యను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని చెప్పడంతో బాధితులు టవర్ దిగి రావడంతో అక్కడ చేరుకున్న గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎస్సై జుబేదా 25 కేజీలబియ్యాన్నికుటుంబానికి అందించారు.

# గిరిజన సమస్యలపై పీవోకు వినతి



*పాల్వంచ, ఆగస్టు 7 - ప్రభాతవార్త:*

ఐటీడీఏ భద్రాచలం పీవో ప్రతీక్‌జైన్ సేవాలాల్ సేన జిల్లా కమిటీ తరపున గిరిజన సమస్యలపై వినతి పత్రం అందించారు. ఏజెన్సీ, 1/70 పీసా చట్టం, 2006 అటవీ హక్కుల చట్టం సమత జడ్జిమెంట్ చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని జీవో నంబర్3 యధావిధిగా కొనసాగించాలని ఏజెన్సీ గిరిజనులకు అన్ని రంగాల్లో 100 ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఏజెన్సీలో నెలకొల్పిన కేటీపీఎస్ పరిశ్రమల్లో స్థానిక గిరిజనులకు గిరిజన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సీఎస్ఆర్ ఫండ్‌తో గిరిజన ప్రభావిత ప్రాంతాలకు అభివృద్ధి చేయాలని 2006 అటవీ హకునఉకల చట్టం ప్రకారం పెండింగ్‌లో ఉన్న మూడు భూములు అసైన్‌మెంట్ భూములకు పూర్తిస్థాయిలో పట్టాలు ఇవ్వాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్‌చంద్ నాయక్, హుస్సేన్ నాయక్, హరి నాయక్, భద్రు నాయక్, నవీన్ రాథోడ్, పూల్‌సింగ్ నాయక్, భరత్ నాయక్, రాందాస్ నాయక్, రవి నాయక్, బోడా రమేష్ నాయక్, ప్రసాద్ నాయక్, కృష్ణానాయక్, బానోత్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ మృతికి బార్ నివాళి



*కొత్తగూడెం లీగల్, ఆగస్టు 7 - ప్రభాతవార్త:*

ప్రజా యుద్ధ నౌక ప్రజా గాయకుడు సోమవారం కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఘనంగా నివాళులర్పించారు. సీనియర్ న్యాయవాదులు లక్కినేని సత్యనారాయణ, జలసూత్రం శివరాంప్రసాద్ ఇచ్చిన ప్రతిపాదన మేరకు సోమవారం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దుంప్ర రమేష్ న్యాయవాదులతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పలువురు న్యాయవాదులు కొనియాడారు. గద్దర్ మృతికి సంతాపంగా రెండు న ఇమిషాలు మౌనం పాటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. కాసాని రమేష్, యాసా యుగంధర్, సంతోష్‌లాల్ సాహు, పిట్టల రామారావు, అత్తులూరి మనోరమ తదితరులు పాల్గొన్నారు.

# ఆకలి వద్దు.. పోషకాలే ముద్దు!!

**- పిల్లలకు బలవర్ధకమైన ఆహార మిశ్రమం- ప్రభుత్వ పాఠశాలల్లో రాగిజావ- లబ్ధిపొందనున్న 80వేల మంది విద్యార్థులు**





*అశ్వారావుపే టౌన్, ప్రభాతవార్త:*

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం పిల్లల పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా ప్రభుత్వపాఠశాలల్లో చదివే విద్యార్థులందరికి రుచి శుచి గల ఆరోగ్యకరమైన బలవర్ధకమైన ఆహార మిశ్రమాన్ని సోమవారం నుండి ప్రతి ఉదయం అందించేందుకు సంసిద్ధమైంది. గతనెలలో కేవలం ఎంపిక చేసిన పాఠశాలలకు మాత్రమే లాంఛనంగా అందించి తల్లిదండ్రుల నుండి మంచి స్పందన రావడంతో నేడు విద్యార్థులందరికి అందించేందుకు రంగం సిద్ధం చేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లావ్యాప్తంగా 23 మండలాలలో 1622 పాఠశాలల్లో 71992 మంది విద్యార్థులకు లబ్ధిచేకూర్చేందుకు ఇప్పటికే అన్నిమండల కేంద్రాలకు రాగి మాల్ట్, జాగిరిలను సరఫరా చేసింది. తెలంగాణా రాష్ట్రప్రభుత్వం కర్ణాటక రాష్ట్రానికి చెందిన శ్రీ సత్యసాయి అన్నపూర్ణట్రస్ట్‌తో కలిసి ప్రతి విద్యార్థికి 10గ్రాముల రాగిమాల్ట్, 10 గ్రాముల బెల్లం ను కలిపి జావగా తయారుచేసి అందిస్తుంది. ప్రత్యేకంగా తయారుచేసిన ఈ 10 గ్రాముల రాగిజావలో 31 కేలరీల శక్తి విద్యార్థికి అందుతుంది. ఇందులో సోడియం, పోటాసియం, కాల్షియం, పాస్సరస్, మెగ్నీషియం, ఐరన్, జింక్, అయోడిల్ కాపర్ వంటి మినరల్స్‌తో పాటు విటమిన్ ఎ, విటమిన్ బి1నుండి బి12, విటమిన్‌సి లు అందనున్నాయి. ప్రతిరోజు పాఠశాల ప్రారంభ సమయంలో ప్రార్ధనకు ముందుగానే విద్యార్థికి అందించాల్సి ఉంది. ఇప్పటికే వారంలో 3సార్లు అనగా సోమ, బుధ, శుక్రవారాలలో కోడిగ్రుడ్డు అందచేస్తుండగా మిగిలిన మూడు వారాలు అనగా మంగళ, గురు, శనివారాల్లో ఈ రాగిజావను అందించేవిధంగా చర్యలు చేపట్టారు.

**రాగిజావ తయారు చేయు విధానం:** ముందుగా 10 గ్రాముల ఈ రాగిపిండిని తీసుకొని ఒక గిన్నెలో వేసి, 250 మిల్లీలీటర్ల నీటిలో కలిపి కొన్ని నిమిషాలవరకు బాగా వేడిచేసి చిక్కగా అయ్యేదాకా కలుపుతూ ఉండాలి. దాంట్లో 10 గ్రాముల బెల్లం కలిపి ఉడికిన తర్వాత పిల్లలకి అందచేయాలి. ఇది ఒక పిల్లవాడికి సరిపోతుంది.

***శక్తివంతంగా ఉంటారు: ఎస్‌కె సైదులు: సిఎంఒ***

విద్యార్థులకు అత్యంత పోషకాలతో కూడిన ఈ రాగిజావను అందించడంద్వారా మధ్యాహ్నభోజన సమయం వరకు విద్యార్థులు శక్తివంతంగా ఉంటారని సిఎంఒ ఎస్‌కె సైదులు పేర్కొన్నారు. అంతే కాకుండా విద్యపై ఆశక్తిని చూపించే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికే మండలాలకు రాగిమాల్ట్, బెల్లం ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

***ప్రధానోపాధ్యాయులకు అందించాం: ఎంఇఒ పి కృష్ణయ్య***

మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు రాగిజావకు సంబంధించిన మెటీరియల్‌ను అందించడం జరిగిందని ఎంఇఒ పి కృష్ణయ్య పేర్కొన్నారు. మధ్యాహ్నభోజన ఏజన్సీ వారికి ఈ జావ కాసి ఇచ్చే బాధ్యతను అప్పగించామని, ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో ప్రార్ధనకు ముందుగానే విద్యార్థికి అందించడం జరుగుతుందని తెలిపారు.

# మద్యం టెండర్లలో బినామీలకు అవకాశాలు ఇవ్వొద్దు

*దమ్మపేట ఏజెన్సీ, ఆగస్టు 7, ప్రభాతవార్త:*

ప్రభుత్వం ప్రకటించిన మద్యం టెండర్ల ప్రక్రియలో బినామీలకు ఏ మాత్రం అవకాశం ఇవ్వకూడదని అశ్వారావుపట నియోజకవర్గ గౌడ సంఘం తీర్మాణించింది. దమ్మపేట గౌడ సంక్షేమ సంఘం కార్యాలయంలో సోమవారం ఆ సంఘ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆ సంఘం బాధ్యులు పానుగంటి సత్యం, యార్లగడ్డ భాస్కర్‌రావుల మాట్లాడుతూ అశ్వా రావుపేట నియోజకవర్గంలోని అశ్వారావుపేట, దమ్మపేట, చంద్రుగుండ, అన్నపురెడ్డి పల్లి, ములకలపల్లి మండలాల్లో ఒక ఒకేతాటిపైకి వచ్చి టెండర్లు వేయాలని తీర్మాణం జరిగింది. పక్క జిల్లాలోని టెండర్లలో అశ్వారావుపేటకు చెందిన వారు జోక్యం చేసుకోకూడదని, మన జిల్లాలోకి పక్క జిల్లావారు టెండర్ల విషయంలో జోక్యం చేసుకోవద్దని సమావేశం తీర్మాణించింది. ఒక వేళ టెండర్లు వేసినా కలిసి ప్రయాణం చేయాల్సిందేనని అన్నారు. గౌడ కులస్థులందరూ ఐక్యతను చాటి మద్యం టెండర్లలో దమ్మపేట షాపులు దక్కించుకోవాలని సూచించారు. ఈ సమావేశంల ఐదు మండలాల గౌడ సంఘం బాధ్యులు పాల్గొన్నారు.



దమ్మపేటలో ఒక మద్యం షాపుకు మాత్రమే గౌడ కులస్థులకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించిందని నియోజకవర్గంలోని ఐదు మండలాల గౌడ సమాజిక వర్గానికి చెందిన వారందరూ

## 33వ రోజుకు చేరిన జిపి కార్మికుల సమ్మె

## ప్రధాన రహదారిపై కార్మికుల రాస్తారోకో



*దమ్మపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ కార్మికులు తలపెట్టిన నిరవధిక సమ్మె 33వ రోజుకు చేరుకోగా సోమవారం మందలపల్లి క్రాస్‌రోడ్ వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు పెంకి ప్రభాకర్, గొర్రెపాటి బసవయ్యలు మాట్లాడుతూ తాము ఇన్నిరోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం కనికరం లేదని వాపోయారు. అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యేలందరూ పంచాయతీ కార్మికులకు న్యాయం చేయాలని చెప్పినా ఈ ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఒంటెత్తు పోకడ మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 31 గ్రామ పంచాయతీల కార్మికులు పాల్గొన్నారు.

## హైకోర్టు అసిస్టెంట్ ప్లీడర్‌ని సన్మానించిన బోయినపల్లి



*దమ్మపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త:*

మండలానికి చెందిన హైకోర్టు అసిస్టెంట్ ప్లీడర్‌ను మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్, స్టేట్ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ సోము భరత్ కుమార్‌లు సోమవారం సన్మానించారు. దమ్మపేట మండలంలోని అంకంపాలెం గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజన యువకుడు ఇటీవల హైకోర్టు ప్రభుత్వ ప్లీడర్‌గా ఎంపిక కాగా ఆయనకు హైదరాబాద్ కార్యాలయంలో పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు. రాష్ట్రంలో మొట్టమొదటిగా ఎస్టీ సామజిక వర్గం నుండి ప్రభుత్వ లీడర్‌గా ఎంపిక కావడం సంతోషకరంగా ఉందని బోయినపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సి కల్యాణ్‌రావు, ఎన్ రాము, ఎం గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.




## నారాయణపురంలో సామూహిక సీమంతాలు



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నారాయణపురం గ్రామ పంచాయతీలో తల్లిపాల వారోత్సవాలను పురష్కరించుకొని గర్భవతులకు సామూహిక సీమంతాల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పంచాయతీలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి హాజరై గర్భవతులకు పసుపు, కుంకుమలు అందించి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జెడ్పీటిసి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా అని అనాృఉ. కావున గర్భవతులుగా ఉన్నప్పుడు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే సూచనలు, సలహాలు పాటిస్తూ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ప్రసవం అయిన తరువాత బిడ్డకు పాలు బాగా అందుతాయని అన్నారు. బిడ్డ పుట్టిన నాటి నుండి ఆరు నెలల వరకూ తప్పకుండా ముర్రిపాలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మావతి, అంగన్‌వాడీ టీచర్‌లు ఎస్‌బిటిఎస్ లక్ష్మి, ఎస్ సావిత్రి, జె నాగమణి, ఎం వెంకటమ్మ, బి రాధ, బి రాణి, పి వెంకాయమ్మ, ఆయా దుర్గ, ఆశా కార్యకర్త వరలక్ష్మి, తల్లులు, గర్భవతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గోపాలపురంలో ఆరోగ్య శిబిరం



*దమ్మపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త:*

పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గోపాలపురంలో సోమవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ దివాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో పలువురికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో మురికి నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. గృహ సముదాయాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే రోగాల బారిన పడకుండా ఉండవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎస్ బషీరుద్దీన్, పి స్వర్ణ, ఆశా కార్యకర్త రాధ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి ఇంద్రకిరణ్‌రెడ్డిని ఐటిడిఏ సీఈని కలిసిన ఎమ్మెల్యే మెచ్చా

*దమ్మపేట ఏజెన్సీ, ఆగస్టు 7, ప్రభాతవార్త:*



హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర దేవాదయ అటవీశాఖ మంత్రి ఇంద్ర కిరణ్‌రెడ్డిని, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మర్యాధపూర్వకంగా సోమవారం కలిశారు. అశ్వారావుట నియోజకవర్గంలో భూ సర్వేలు జరిగిప్పటికీ కొందరికి పాస్ పుస్తకాలు అందలేదని తెలిపారు. అలాగే ఆలయాల అభివృద్ధి గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఐటిడిఏ సీఇని కలిసి పలు సమస్యలపై చర్చించారు. దీనికి మంత్రి స్పందిసూ్తి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యే మెచ్చా వెంట బోయినపల్లి సుధాకర్‌రావు, మోహన్, అత్రం సక్కు ఉన్నారు.

# అటవీ సిబ్బందిపై దాడులు చేస్తే చట్టపరమైన చర్యలు

## -దాడులకు పాల్పడిన వ్యక్తులపై నాన్ బెల్‌బుల్ కేసు- నిబంధనలకు అనుగుణంగానే అనుమతులు

### డీఎఫ్‌వో సిద్దార్ధ విక్రమ్‌సింగ్



*కారేపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త :* కారేపల్లి సింగరేణి మండలం మాణిక్యారం వద్ద శనివారం అటవీ సిబ్బందిపై దాడులకు పాల్పడ్డ వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని దీనికి బాధ్యులైన వారిపై శాఖపరంగా నాన్ బెయిలబుల్ కేసులు నమోదైనట్లు జిల్లా అటవీ శాఖాధికారి సిద్దార్ధ విక్రమ్‌సింగ్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... శనివారం ఫారెస్టు సిబ్బంది తమ విదుల నిర్వహణకు వెలుతున్న క్రమంలో మాణిక్యారం వద్ద చీమలపాడు సర్పంచ్ మాలోత్ కిషోర్ అనుచరులు దాడి చేసినట్లు తెలిపారు. గతంలో 9జనవరి 2020 సంవత్సరంలో బీట్ ఆఫీసర్ పై దాడి చేశారని తెలుపుతూ పాత ఎఫ్ఐఆర్ కొత్త ఎఫ్ఐఆర్ కలిపి జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనకు బాద్యులైన ఇరువురు సర్పంచులతో పాటు మరికొందరిని అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల అడవి హక్కుల చట్టంపై జిల్లా కలెక్టర్ సమావేశాన్ని ఏర్పాటు చేసి నిబంధనలకు అనుగుణంగా పోడు భూముల్లో పనులు నిర్వహించుకోవచ్చని చట్ట వ్యతిరేకంగా పనులు చేపడితే చర్యలు చేపడతామన్నారు. నూతనంగా పోడు సాగు చేయవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సర్వే నిర్వహించి ప్రభుత్వం పోడు సాగుదారులకు హక్కులు కల్పించిందన్నారు. దాదాపు అటవీ భూములకు సంబంధించి సమస్య పరిష్కారం అయిందని తెలుపుతూ ఈ ప్రాంతంలో చట్టానికి వ్యతిరేకంగా వసూళ్ళకు పాల్పడుతున్నాడని విశ్వసనీయంగా తెలిసిందన్నారు. ఈ విషయమై సమగ్ర విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఎఫ్‌డీవో బాబు మాట్లాడుతూ.... అటవీ ప్రాంతాల్లో నూతన పపోడు సాగు చేయవద్దని అన్నారు. నూతనంగా పోడు హక్కు పత్రాలు ఉన్న భూముల్లో బోర్డు వేసుకోవచ్చని బీసీ ఇతరులకు అవకాశం లేదన్నారు. అటవీ సిబ్బందిపై దాడికి పాల్పడిన వారిపై శిక్ష తప్పదన్నారు. గతంలో పోడు ప్రాంతాల్లో చట్ట వ్యతిరేక కార్యాకలాపాలు బాధ్యత వహించిన అటవీ శాఖకు సంబంధించి ముగ్గరిపై శాఖపరంగా చర్యలు తీసుకున్నామని తెలుపుతూ అటవీ సిబ్బంది రక్షణకు చట్టాలు ఉన్నాయని సిబ్బంది ఎవ్వరు భయబ్రాంతులకు గురి కావాల్సిన అవసరం లేదని సూచించారు.




## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



*కారేపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త :* సింగరేణి మండల పరిధిలోని వెంకట్యాతండాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఆంగోత్ బన్సీలాల్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం జరగనున్న మృతుడి దశదినకర్మల కోసం క్వింటన్నర బియ్యం సోమవారం వితరణగా అందజేశారు. పార్టీ మండల అద్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ 50కేజీల బియ్యం, వెంకట్యాతండా వార్డు మెంబర్ లైన్ జిల్లా ఇన్‌చార్జీ బాలునాయక్ ఆధ్వర్యంలో గ్రామ యువకులు క్వింటా బియ్యం బాధిత కుటుబానికి అందజేశారు. అనంతరం మృతుడి చిత్రపటానికి నివాళులర్పించి, మృతుడి భార్య అంకీ, కుమారులు రవికుమార్, నివాస్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శింఇచి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, లైవ్ జిల్లా ఇన్‌చార్జీ బాలునాయక్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి జర్పుల జగన్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు డా॥ బాబులాల్, జర్పుల లాలునాయక్, మాలోత్ శోభన్‌బాబు, రామ్‌సింగ్, బావ్‌సింగ్, భూక్యా బిచ్చు, గుగులోతు మాంగ్తు నాయక్ (సోనియా), దస్రు, వర్ష, సంధ్య, యువ నాయకులు బానోతు ఉదయ్, ఇస్లావత్ మోహన్, ప్రేమ్‌కుమార్, పన్నార్, హేమంత్, గుగులోత్ సాయి, శ్రీను, ఇంద్రజిత్, టీచర్ జగన్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగాయకుడు గద్దర్‌కు నివాళులు



*వైరా,ఆగస్ట్07,ప్రభాతవార్త:* ప్రజాయుద్ధనౌక ప్రజా గాయకుడు, పాటను చిరునామాగా చేసుకున్న వాగ్దేయకారుడు గద్దర్ ఆదివారం హైదరాబాద్ హాస్పిటల్‌లో వైద్యం పొందుతూ మరణించారు. వారి మరణం పట్ల సిపిఐ, ఏఐటియుసి కారినమక సంఘం వైరా మండల సమితి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ వైరఆ మండల కార్యదర్శి యామాల గోపాలరావు ఏఐటియుసి మండల కార్యదర్శి గారపాటి అశోక్‌లు మాట్లాడుతూ కామ్రేడ్ గద్దర్ విద్యార్థి దశ నుండి విప్లవ రాజకీయాలతో విప్లవ కళాకారుడిగా, సాంస్కృతిక నాయకుడిగా ప్రజా ఉద్యమాలకు ఊపిరిగా నిలిచాడని అన్నారు. తన రాజకీయాల చివరి దశలో విప్లవ మార్గం వీడి అన్యవర్గ రాజకీయ ధోరణిలను వ్యక్తపరిచారని అన్నారు. గద్దర్ మృతి పట్ల మరోసారి సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు సిపిఐ, ఏఐటియుసి వైరా మండల సమితి సానుభూతి వ్యక్తపరుస్తుందని సంతాపం వ్యక్తం చేశారు.

## మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమం



*వైరా,ఆగస్ట్07,ప్రభాతవార్త:* వైరా మండల పరిషత్ కార్యాలయం సమీపంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూరినత చేయూతతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ మాట్లాడుతూ లయన్ పెద్దలు సహాయ సహకారంతో క్లబ్ ఆధ్వరనయంలో మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమం ద్వారా ఎంతోమందికి అండగా నిలవడం జరిగిందని అన్నారు. డాక్టర్ పెరుమాళ్ళగా ఎల్లవేళలా లయన్స్‌క్లబ్‌కు వివిధ రకాలుగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్‌రావు, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కార్యదర్శి అబ్బూరి రమేష్, లగడపాటి బోస్, సైదా తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధి సభ్యత్వాన్ని కొనసాగింపు పట్ల సంబరాలు



*వైరా,ఆగస్ట్07,ప్రభాతవార్త:* రాహుల్‌గాంధిపై లోక్‌సభ సెక్రటరియేట్ అనర్హత వేటు తొలగిపోవడంతో లోక్‌సభలో రాహుల్ సభ్యత్వం పునరుద్ధరించడం రాహుల్‌గాంధి పార్లమెంటుకి వెళ్లడం పట్ల వైరాలో కాంగ్రేస్ పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు ఆధ్వర్యంలో కాంగ్రేస్ శ్రేణులు సంబరాలు జరుపుకొని స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు పొదిల హరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బత్తుల శ్రీను, గొల్లపూడి కృష్ణారావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు రాము, యూత్ కాంగ్రేస్ పట్టణ అధ్యక్షులు తోటకూర గోపి, ఖమ్మం మీరా, మెరుగు వెంకటి, ఏదునూరి కోటయ్య, బ్రహ్మరాసి హనుమంతరావు, నడిపి స్టాలిన్, సాయి, పాషా, వూరుకొండ సత్యనారాయణ, సీతారాములు, కర్నాటి రవి, పండు, కాకాటి ఏసు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలను తొలగించిన మున్సిపాలిటీ అధికారులు

*వైరా,ఆగస్ట్07,ప్రభాతవార్త:* వైరా రిజర్వాయర్ రహదారి రోడ్డులో అక్రమ నిర్మాణాలను మున్సిపాల్ అధికారులు తొలగింపు చేపట్టారు. ఎన్నో దశాబ్దాల కాలంగా వైరా రింగు రోడ్డు సెంటర్ నుంచి వైరా రిజర్వాయర్ వెళ్లే రహదారి ఇరువైపులా ఆక్రమణకు గురైంది. చిరు వ్యాపారులు షాపులు నిర్మించుకొని వ్యాపారం కొనసాగిస్తున్నారని, వైరా మున్సిపాలిటీగా ఏర్పడి ఐదు సంవత్సరాలు గడుస్తున్నా రింగు రోడ్డు ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని, రిజర్వాయర్‌కు వెళ్లే రహదారి ఇరుకుగా ఉండటంతో స్థానిక ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. అక్కడే చేపల మార్కెట్ ఏర్పాటు చేసి చేపలు అమ్మడంతో వ్యర్థ పదార్థాల వలన దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిని గమనించిన మున్సిపాల్ అధికారులు రహదారి వెడల్పుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. రహదారి నిర్మాణానికి సుడా నుంచి కోటి రూపాయలు నిధులు మంజూరుయ్యాయని, నిధులతో రిజర్వాయర్ ఆనకట్ట వరకు బిటి రోడ్డు సెంట్రల్ లైటింగ్ నిర్మాణం చేపడుతున్నట్లు మున్సిపాల్ అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.



## కలెక్టర్ మరమ్మత్తులు చేపట్టండి



*కారేపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త :* కారేపల్లి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సింగరేణి మండలం గేటు కారేపల్లి గ్రామ సమీపంలో గల శివాలయం వద్ద గల సంఘం కుంట వరద తాకిడికి కుంట తెగిపోయింది. దీనికి సంబందించిన అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఖమ్మం అదనపు కలెక్టర్ సింగరేణి ఎమ్మార్వోలు తనికీ చేసి తక్షణమే మరమ్మత్తులు చేస్తామని తెలిపారు. కానీ ఇంతవరకు ప్రారంభం కాలేదు. దీంతో ప్రతినిత్యం ఆలయానికి వెళ్ళి భక్తులతో పాటు అనేక మంది రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పిటికైనా తమ సమస్యను అర్దం చేసుకొని వరద గండిని పూడ్చేలా చర్యలు తీసుకోవాలని మేకల తండా దుబ్బతండా గేటు కారేపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

## కంప్యూటర్ ఆపరేటర్‌లకు పే స్కేల్ ఇవ్వండి

### ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి,ఆగస్టు 07,(ప్రభాతవార్త:

రెవెన్యూశాఖలో గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న టైపిస్టులు, కంప్యూటర్ ఆపరేటర్లు చాలీ చాలని వేతనాలతో పని చేస్తున్నారని, వీరందరికీ పే స్కేల్ ఇచ్చి వారి జీవితాలలో వె లుగు నింపాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సోమవారం హైదరాబాదులోని ల్యాండ్ రెవెన్యూ అండ్ రిజిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్‌ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కంప్యూటర్ ఆపరేటర్లగా తహసీల్దార్ కార్యాలయం మరియు రెవెన్యూ డివిజన్‌కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దాదాపు 334 మంది అతి తకువ్క వేతనాలతో పని చేస్తున్నారని వారికి రెగ్యులర్ జూనియర్ అసిస్టెంట్ జీతంతో పాటు సమాన వేతనం ఇవ్వాలని ఇచ్చి పే స్కేల్ వర్తించే విధంగా చూడాలని ఆయన కోరారు. ఆర్టీసీ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ ఇటీవల ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ జీవో ఉత్తర్వులు జారీ చేసిందని, అలాగే ఈ కంప్యూటర్ ఆపరేటర్లను కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పేస్కేల్ అందజేసి న్యాయం చేయాలని ఎమ్మెల్యే సండ్ర కోరారు.

## సీఐని కలిసిన ఎస్ఎస్‌పాలెం సర్పంచ్



సత్తుపల్లి,ఆగస్టు 07,(ప్రభాతవార్త:

సత్తుపల్లి నూతన సీఐగా బాధ్యతలను స్వీకరించిన జి. మోహన్‌బాబును మండల పరిధిలోని సధాశివునిపాలెం గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ తుమ్మూరు సరస్వతి దామోదర్‌రెడ్డి, కాలినేని వెంకటేశ్వరరావు సోమవారం మర్యాధ పూరక్వంగా కలిశారు. సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో సీఐని కలిసి శాలువాతో సత్కరించి మిఠాయిలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతల విషయంలో భవిష్యత్‌లో తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తామని తుమ్మూరు దామోదర్‌రెడ్డి, కాలినేని వెంకటేశ్వరరావులు అన్నారు.

## సీపీపిన కలిసిన బెటాలియన్ కమాండెంట్



సత్తుపల్లి,ఆగస్టు 07,(ప్రభాతవార్త:

మండల పరిధిలోని గంగారం 15వ బెటాలియన్ కమాండెంట్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బి. వెంకట రాములు ఖమ్మం జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్. విష్ణు ఎస్. వారియర్‌ను సోమవారం మర్యాధపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈయన ఇబ్రహీం పట్నంలోని 3వ బెటాలియన్‌లో అధనపు కమాండెంట్‌గా పనిచేసి బధిలీపై కమాండెంట్ హోదాలో ఇక్కడికి వచ్చారు. సీపిని కలిసిన వారిలో బెటాలియన్ అధనపు కమాండెంట్ ఎన్. శ్రీనివాసరావు ఉన్నారు.

## గద్దర్ మృతి సామాజిక ఉద్యమాలకు తీరని లోటు

కురవి, ఆగస్టు07, ప్రభాతవార్త

ప్రజాకవి, గాయకుడు గద్దర్ మృతి ప్రగతిశీల సామాజిక ఉద్యమాలకు తీరనిలోటని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలసమితి ఆధ్వర్యంలో కర్ణం రాజన్న అధ్యక్షతన జరిగిన గద్దర్ సంతాపసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. తన విప్లవ గేయాలతో లక్షలాదిమంది ప్రజలను చైతన్యవంతులను చేశారన్నారు.

## ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన



తల్లాడ, ఆగస్టు 07, ప్రభాతవార్త

మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు సోమవారం సర్పంచ్ తూము శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన స్థల దాత కర్లకంటి వెంకులు స్థలం వద్ద నిర్మించే ఈ ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రూ. 25 లక్షల నిధులతో ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, వార్డు మెంబర్లు కర్లకంటి శ్రీను, నారపోగు జమలయ్య, పమ్మి కృష్ణారావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ఉద్యోగానికి ఎంపికైన ముద్దునూరు ఆణిముత్యం

తల్లాడ, ఆగస్టు 07, ప్రభాతవార్త



ఆదివారం రాత్రి విడుదలైన ఎస్సై పరీక్షా ఫలితాలలో మండల పరిధిలోని ముద్దునూరు గ్రామానికి చెందిన బడుగుల అంజమ్మ 225 మార్కులతో విజయం సాధించి ఎస్సై ఉద్యోగానికి ఎంపికైంది. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన అంజమ్మ ఎన్నో కష్టాలు, ఒడిదుడుకులను ఎదుర్కొని, కఠోర శ్రమతో ప్రభుత్వ కొలువును సాధించి పేదరికాన్ని జయించింది. ఈ సందర్భంగా తోటి మిత్రులు, గ్రామస్థులు, మండల అధికారులు అంజమ్మను అభినందించారు.

## గృహలక్ష్మి పథకంకు దరఖాస్తు చేసుకోండి

తల్లాడ, ఆగస్టు 07, ప్రభాతవార్త



గృహలక్ష్మి పథకం క్రింద లబ్దిదారులు తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ వి. రవికుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం నుండి గురువారం సాయంత్రం వరకు దరఖాస్తులను జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ ఆదేశాల మేరకు దరఖాస్తు చేసుకోవాలని లబ్దిదారులకు విజ్ఞప్తి చేశారు. లబ్దిదారులు దరఖాస్తు ఫారంతో పాటు రేషన్‌కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్‌లను దరఖాస్తుకు జతచేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం క్రింద రూ. 3 లక్షలు మంజూరు చేయనుందని, లబ్దిదారులు సకాలంలో తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కమలమ్మ పార్ధీవదేహానికి నివాళులర్పించిన నాయకులు



తల్లాడ, ఆగస్టు 07, ప్రభాతవార్త

అనారోగ్యంతో మృతిచెందిన అనుమోలు కమలమ్మ పార్టీవదేహానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. మండల పరిధిలోని వెంగన్నపేటలో ఆమె పార్ధీవదేహాన్ని నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, కొండూరు సుధాకర్, డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ నివాళులర్పించారు. వీరితో పాటు దుండేటి వీరారెడ్డి, రేజర్ల సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్, వేమిశెట్టి నాగన్న, టిపిటిఎఫ్ కార్యదర్శి వడ్డే వెంకటేశ్వరరావు, టిఎన్‌యూడియల్ జిల్లా అధ్యక్షులు దిరిశాల వెంకట్రామయ్య, గణేశుల రవి, తుమ్మలపల్లి రమేష్ తదితరులు సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు. తనయుడు బుద్దిసాగర్‌ను పరామర్శించారు.




## ఎస్సై ఉద్యోగానికి ఎంపికైన పువ్వాళ్ళ

కల్లూరు, ఆగస్టు 07, ప్రభాతవార్త



కల్లూరు మండలానికి చెందిన పువ్వాళ్ళ నరేష్ ఎస్సై ఉద్యోగానికి ఎంపికయ్యాడు. మధ్య తరగతి కుటుంబానికి చెందిన పువ్వాళ్ళ రామారావు, పువ్వాళ్ళ పద్మావతి దంపతుల కుమారుడు నరేష్ బీటెక్ మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి ఇంజనీరింగ్ రంగం వైపు వెళ్ళకుండా యూనిఫాం రంగం వరకు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం కోసం అహర్నిశలు శ్రమించి ఎస్సై ఉద్యోగానికి ఎంపికయ్యాడు. మండల వ్యాయామ విద్యా విభాగం ఇంఛార్జి పసుపులేటి వీరరాఘవయ్య, ఫిజికల్ డైరెక్టర్ టి. లక్ష్మీనరసయ్య, ఏనుగుల అంజ, ఫిజికల్ ట్రైనర్ గోపాల్‌రావు, తల్లపురెడ్డి గౌతంరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ అభినందించారు.

## సైదులు పార్ధీవదేహానికి మట్టా నివాళులు



కల్లూరు, ఆగస్టు 07, ప్రభాతవార్త

మండల పరిధిలోని చెన్నూరు గ్రామానికి చెందిన సంసాల సైదులు మృతిచెందగా సోమవారం వారి పార్ధీవదేహాన్ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సందర్శించి ఘనంగా నివాళి ఘటించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కెవిఆర్, తోడేటి కోటయ్య, ఏనుగు సత్యంబాబు, దారా రంగా, తురాబలి, ముంతా రంగయ్య, సంగెపు రామారావు, యనుముల రాము యాదవ్, శ్రీరామ్, సంసాల వెంకట కృష్ణ, చల్లా లక్ష్మీనారాయణ, మారత వీరయయ, నల్లగట్ల పుల్లయ్య, రేపాకుల రామకృష్ణ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన తల్లి పాల వారోత్సవాలు



కల్లూరు, ఆగస్టు 07, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు సోమవారంతో ముగిసాయి. మండల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లులకు తల్లి పాలు వారోత్సవాల్లో పౌష్టికాహారం, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు తినాలని అంగన్‌వాడీ కేంద్రం ద్వారా బాలామృతం, గుడ్లు, ఆరోగ్యలక్ష్మి భోజనం తినాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో సిడిపిఓ కృష్ణకుమారి, ఏసిడిపిఓ రత్తమ్మ, పర్యవేక్షకులు సుజాత, భవాని, అంగన్‌వాడి తల్లులు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి



**నేలకొండపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:**

ఈ నెల 13వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్రభారతి నందు జరుగనున్న బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ 373వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని జైగౌడ్ జాతీయ ఉద్యమ అధ్యక్షుడు వట్టికూటి రామారావుగౌడ్ పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లి నందు బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ జయంతి వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇటీవల నేలకొండపల్లిలో తాటి చెట్టు పై నుంచి క్రింద పడి మృతి చెందిన హరి వీరస్వామి చిత్రపటంకు ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జైగౌడ్ నాయకులు మునుకుంట్ల శ్రీనివాస్‌గౌడ్, పంబ భానుగౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు కాసాని నాగేశ్వరరావు, మండల నాయకులు కాసాని సత్యనారాయణ, జెర్రిపోతుల సత్యనారాయణ, ఎడవల్లి వీరస్వామి, కాసాని లింగయ్య, మేకపోతుల సురేష్, బొమ్మగాని పుల్లయ్య, తోడేటి రాము, కాసాని సతీష్ , మండవ గోపి, హరికృష్ణ, కట్టెకోల వెంకటేశ్వర్లు, మొగల సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మపాలే బిడ్డకు అమృతం



**కామేపల్లి,ఆగస్టు 7, ప్రభాతవార్త :**

పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు పట్టించాలని పంచాయితీ కార్యదర్శి పెంద్ర అనిల్ కుమార్, ఇన్‌చార్జ్ ఉప సర్పంచ్ రాయల లక్ష్మణరావు, గోపాలపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మస్తాన్‌లు కోరారు. కామేపల్లి హరిజనవాడ అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ తలనఇలపాట వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాధాన్యతపై తల్లులు, గర్భినీలకు అవగాహన కల్పించి చైతన్యపరిచారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు ప్రసంగించారు. తల్లిపాలే బిడ్డకు మొదటి టీకా అన్నారు. పుట్టిన బిడ్డకు 6నెలల పాటు తల్లిపాలే ఇవ్వాలని, 7వ నెల నుండి అనుబంధా హారంతో పాటు 2సంవత్సరాల వరకు తల్లిపాలను కొనసాగించాలని కోరారు. తల్లులు ఆ సమయంలో పోషకాహారం తీసుకోవాలని అన్నారు. ఐసీడీఎస్ సేవలను వినియోగించుకోవాలని, ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన సమయంలో ప్రభుత్వం ఉచితంగా అందించే వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. హరిజనవాడ, గోపాలపురం, పీఎల్‌తండా అంగన్వాడీ కేంద్రాల స్థాయిలో ఘనంగా పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పిడమర్తి ఉపేంద్రమ్మ, వై జ్ఞానమ్మ, ఏ నిర్మల, తల్లులు రాణి, మరియమ్మ, వందన, పార్వతి, ఆనంది, రేవతి, దివ్య, నిరీష, ఆశా కార్యకర్త చిప్పలపల్లి నాగలక్ష్మి, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ముచ్చర్లలో ఇంటింటా మొక్కలు పంపిణీ

**కామేపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలో సర్పంచ్ జాటోత్ జాయి లూసీ ఆద్వర్యంలో సోమవారం ఇంటింటా మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడీ సెంటర్‌లో టాయిలెట్ నిర్మాణం కొరకు మార్కింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి



**- నేలకొండపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణంను పరిరక్షించాలని భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పాలడుగు పూర్ణచంద్రప్రసాదు పిలుపు నిచ్చారు. భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సభ్యులు సోమవారం ముజ్జుగూడెం, పైనంపల్లి గ్రామాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నాచేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ కోశాధికారి తెల్లగొర్ల చిన్నలింగస్వామి, సభ్యులు గెల్లా జగన్‌మోహన్‌రావు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, వల్లంచెట్ల భాస్కరరావు, పొన్నగాని శ్రీనివాసరావు, వాసంశెట్టి లక్షయ్య, తన్నీరు రవి, పీర్లెస్ చారి, సిహెచ్.భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

**ముదిగొండ, ఆగస్టు 7, ప్రభాతవార్త :**



మండలంలో అర్హులైన పేదలు గృహలక్ష్మీ పథకానికి ధరఖాస్తు చేసుకోవాలని తహాశీల్దార్ పై రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. గృహాలక్ష్మీ పథకానికి ధరఖాస్తు చేసుకునే దరఖాస్తుదారులు జీవో నెంబర్ 25 ప్రకారం గ్రామంలో మహిళ పేరుతో సొంత ఇంటి స్థలం, మహిళ పేరుతో స్థల ధృవీకరణపత్రంతో పాటు, రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, నివాసర ధృవీకరన, ఆదాయ ధృవీకరణ, కుల ధృవీకరణ త్రం, బ్యాంక్ కాతా జిరాక్స్ కాఫీలను దరఖాస్తుకు జతచేసి ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యాలయం సమయం వేళలో స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో అర్ఐకి అందజేయాలని, ఒకవేళ ఆ ఇంట్లో మహిళ ఎవ్వరు లేకపోతే ఆ ఇంట్లో పురుష/లు ధరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ధరఖాస్తు ఫారం స్థానిక మీ సేవా కేంద్రంలో ఉంటుందని తహాశీల్దార్ వై రామారావు తెలిపారు.

## పాత పెన్షన్ సాధనకు ఛలో హైదరాబాద్



**తిరుమలాయపాలెం, ఆగస్టు 7, ప్రభాతవార్త :**

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అద్యక్షుడు చంద్రకంటి శశిధర్ ప్రభుత్వాన్ని కోరారు. తిరుమలాయపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎఫ్ఎల్ఎన్ శిక్షన భోజన విరామ సమయంలో ఉపాద్యాయులతో నిర్వహించిన సమావేశంలో పాత పెన్షన్ సాదనకై ఆగస్టు 12న తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఎస్ అంతం ఆరాటం కాదని మా హక్కు కోసం పోరాటమన్నారు. సామాజిక భద్రత లేని సీపీఎస్‌ను రద్దు చేసి పాత పించన్ సాధన మా అంతిమ లక్ష్యమని నినాదించారు. ఇప్పటికే దేశంలోని 5రాష్ట్రాలలో సీపీఎస్ రద్దు చేయగా 6రాష్ట్రంగా తెలంగాణ కావాలని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమలో ఎఫనఎల్ఎన్ మండల నోడల్ ఆఫీసర్ జ్యోతి, టి చంద్రశేఖర్‌రావు(పీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు), సుదర్శనం (పీఆర్‌టీయు), ఉప్పలయ్య (యూటీఎఫ్), ప్రశాంత్, రవికిషోర్ (టీపీటీఎఫ్), అనిల్‌కుమార్(టీఆర్‌టీఎఫ్), భాస్కర్ (ఎన్‌టీయు), వీరబాబు, ఆనంద్, రమ, రుబీనా, హవీలా, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## సీఐ తిరుపతిరెడ్డిని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**కామేపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త :**

కామేపల్లి సింగరేణి రూరల్ సీఐ బి తిరుపతిరడెడ్డిని ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం మర్యాదపూరక్వంగా కలిశారు. సీఐగా ఇటీవల తిరుపతిరెడ్డి బాద్యతలను చేపట్టడంతో వారిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐని కలిసిన వారిలో కామేపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, జిల్లా నాయకులు మందుల ప్రభాకర్ మాదిగ, పగిడిపల్లి ప్రభాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.




## పాలేరులో బిఎస్‌పి గెలుపు ఖాయం

**నేలకొండపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:**



రానున్న అసెంబ్లీ ఎన్నికలలో పాలేరు నియోజకవర్గంలో బిఎస్‌పి గెలుపు ఖాయమని బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లిలోని శ్రీసీతారామ ఫంక్షన్‌హల్ నందు విలేకరులతో డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బహుజన వాదానికి బలం చేకూరుతుందని తద్వారా బహుజనులకు రాజ్యాధికారం దిశగా ముందుకు సాగుతున్నట్లు ఆయన చెప్పారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్‌లు కల్పించాలని ఆయన చెప్పారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం స్థానం నుంచి తాను బిఎస్‌పి పార్టీ అభ్యర్థిగా పోటీ చేయాలనుకుంటున్నట్లు ఆయన చెప్పారు. పాలేరు నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా తాను పని చేస్తానని ఆయన చెప్పారు. గత డెబ్బై ఐదేళ్ళుగా అనేక రాజకీయ పార్టీలకు అవకాశం ఇచ్చారని, ఈ సారి ఎన్నికలలో తనకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ప్రజల కష్ట,సుఖాలు తెలిసిన వాడినని, అందరి సహకారంతో పాలేరు నియోజకవర్గంను అభివృద్ధి చేస్తానని ఆయన చెప్పారు. బిసి బిడ్డగా మీా ముందుకు వస్తున్న తనని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిఎస్‌పి జిల్లా కార్యదర్శి పిసి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పార్టుటైమ్ స్వీపర్‌ల సమస్యలను పరిష్కరించండి



**నేలకొండపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:**

ప్రభుత్వ పార్టుటైమ్ స్వీపర్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మహిళా కాంగ్రేస్ రాష్ట్ర నాయకురాలు రామసహాయం మాధవిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని గత 43 రోజులుగా నేలకొండపల్లిలోని పిఎస్సార్ సెంటర్ నందు నిరాహారదీక్షలు చేస్తున్న ప్రభుత్వ పాఠశాలల స్వీపర్‌ల ధర్నా శిభిరాన్ని సోమవారం ఆమె సందర్శించి తన మద్దతును సంఘీభావంను తెలిపారు. ఈ సందర్బంగా ప్రభుత్వ పాఠశాలల స్వీపర్‌లను ఉద్దేశించి రామసహాయం మాధవిరెడ్డి మాట్లాడుతూ పార్టుటైమ్ స్వీపర్‌లను ఫుల్‌టైమ్ స్వీపర్‌లుగా గుర్తించాలని, రూ.27వేలు కనీస వేతనం ఇవ్వాలని, స్వీపర్‌లకు రూ.15లక్షలు ఇన్సరెన్స ఇవ్వాలని, మృతి చెందిన స్వీపర్‌ల కుటుంబానికి చెందిన ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేసారు. అంతకు ముందు స్థానిక పిఎస్సార్ సెంటర్ నందు ప్రజాయుద్దనౌక, ప్రజాకవి గద్దర్ మృతికి సంతాపంగా గద్దర్ చిత్రపటం వద్ద మహిళా కాంగ్రేస్ రాష్ట్ర నాయకురాలు రామసహాయం మాధవిరెడ్డి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల పార్టుటైమ్ స్వీపర్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్.ఇమామ్‌ఖాదర్, జిల్లా ఉపాధ్యక్షుడు బాలియా, నాయకులు వెంకటేశ్వర్లు, సుశీల, బాబు, అంజయ్య, రాములు, సత్యం, కాంగ్రేస్ నాయకులు వడ్డే జగన్, వెంకటనారాయణ, పలువురు పారిశుద్ద్య కార్మికులు తదితరులుపాల్గొన్నారు.

## సొసైటీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

**ముదిగొండ, ఆగస్టు 7, ప్రభాతవార్త :**

మండలంలో రైతులు సొసైటీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ముదిగొండ సొసైటీ చైర్మన్ తుఫాకుల యలగొండ స్వామి తెలిపారు. సొసైటీ పరిధిలో రైతుల వ్యవసాయ రుణాలు అందించేందుకు ఈ ఏడాది రూ. 50లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. సొసైటీలో గతంలో రుణం పొందిన రైతులు కొత్త రుణం తీసుకునే రైతులు సొసైటీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని స్వామి కోరారు.